జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 347 | హైదరాబాద్, అక్టోబరు 07 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## పూలనే దేవతగా కొలిచే..

# పండుగ బతుకమ్మ

### కలెక్టర్ భారతి హెూళ్ళికేరి





బతుకమ్మలతో గవర్నర్, ఇతర మహిళలు



మంచిర్యాల బ్యూరో,అక్టోబర్ 6, ప్రజాపాలన : దేశ వ్యాప్తంగా దసరా పండుగ ఘనంగా జరుపుకుంటారని, తెలంగాణ రాష్ట్రంలో పూలనే దేవతగా కొలిచి బతుకమ్మ పండుగ జరుపుకుంటారని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎంగిలిపూల బతుకమ్మ కార్యక్రమానికి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరూ కలిసి పూలను పేర్చి దేవతగా కొలిచే బతుకమ్మ పండుగలో పాల్గొనే అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని అన్నారు., ప్రకృతిని పూజించడం బతుకమ్మ పండుగలో భాగమని తెలిపారు. కరోనా పరిస్థితుల నుండి బయటకు వచ్చామని, మరింత జాగ్రత్తగా ఉండి భవిష్యత్తులో ఇలాంటి పండుగలను కలిసికట్టుగా జరుపుకునేలా అందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల ఊహకందని కేసీఆర్ రాజకీయం

## సంచలన ప్రకటనల వెనుక...

# 'ముందస్తు' చాణక్యం!!

### అసెంబ్లీలో కేసీఆర్ కీలక ప్రకటనల వెనుక మతలబుపై చర్చ

**తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై, సంక్షేమ పథకాలపై సీఎం కేసీఆర్ స్పెషల్ ఫోకస్ పెడుతున్నారా? మరోమారు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లాలనే వ్యూహంతో ఉన్నారా? సంచలన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల దృష్టి వాటిపై మళ్లే విధంగా చేసి ప్రజా వ్యతిరేకతను దూరం చేసేలా సీఎం కేసీఆర్ నిర్ణయాలు తీసుకుంటున్నారా అంటే అవును అన్న సమాధానమే వస్తుంది.**



హైదరాబాద్, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ సీఎం కేసీఆర్ ఏది చేసినా వ్యూహాత్మకంగా చేస్తారనేది జగమెరిగిన సత్యం. అందుకే రెండు సార్లు తెలంగాణ రాష్ట్రంలో వరుసగా అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు మరోమారు తెలంగాణ రాష్ట్రంలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదగాలని సీఎం కేసీఆర్ శతవిధాలా ప్రయత్నం చేస్తున్నారు. అందుకోసం కెసిఆర్ ప్రతిపక్ష పార్టీల వ్యూహాలను చిత్తు చేసేలా సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నామని సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన, దళిత బంధు పథకాన్ని అన్ని నియోజకవర్గాలలో అమలు చేస్తామన్న ప్రకటన వెనుక మతలబు అదే అన్న చర్చ జోరుగా సాగుతోంది.

(మిగతా 2లో..)



## ప్రజలు కట్టిన పన్నుల నుంచే నిధులు: ఈటల

జమ్మికుంట,అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలు కట్టిన పన్నుల నుంచి నిధులు వస్తున్నాయని మాజీ మంత్రి, బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని తన నివాసంలో ఈటల రాజేందర్ మాట్లాడారు. పెన్షన్, రేషన్ కార్డు, ప్రభుత్వ పథకాల లబ్ధి పొందే వారందరూ టీఆర్ఎస్‌కు ఓటు వేసి కేసిఆర్‌ను గెలిపించాలని చెబుతున్నారని,

(మిగతా 2లో..)

## జాతీయ స్థాయిలో గ్రామీణ ఆర్థికాభివృద్ధి..

# స్వమిత్వా యోజనతో సాధ్యం అవుతుంది

### ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ, అక్టోబరు 06 ప్రజాపాలన ప్రతినిధి: ఏదైనా ఆస్తిపై స్పష్టమైన యాజమాన్య హక్కులను నిలబెట్టే పథకం స్వమిత్వా యోజన అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలాన్ని పెంచిందనీ, ఇది దేశంలోని గ్రామాల అభివృద్ధికి కొత్త అధ్యాయాన్ని రాస్తుందని ఆయన పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని హర్దా జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన మోడీ, కొన్ని రాష్ట్రాలలో ప్రయోగాత్మకంగా స్వమిత్వా యోజన విజయవంతంగా అమలు చేసిన తర్వాత, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇది జాతీయ స్థాయిలో అమలు చేయడం జరుగుతుందని ప్రధాని మోడీ చెప్పారు."ఇది దేశంలో గ్రామ స్వరాజ్‌కు ఒక ఉదాహరణ అవుతుంది" అని ఆయన అన్నారు. సామాజిక ఆర్థికంగా సాధికారత, స్వయం-ఆధారిత గ్రామీణ భారతదేశాన్ని ప్రోత్సహిం చడానికి స్వమిత్వా (గ్రామాల సర్వే, గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో మ్యాపింగ్) పథకాన్ని ప్రధాన మంత్రి ఏప్రిల్ 24, 2020 న కేంద్ర రంగ పథకంగా ప్రారంభించారు.



గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తిపై స్పష్టమైన యాజమాన్యాన్ని స్థాపించడం, డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి ల్యాండ్ పార్సిల్స్ మ్యాపింగ్ చేయడం అదేవిధంగా అర్హులైన కుటుంబాలకు చట్టపరమైన యాజమాన్య కార్డులను జారీ చేయడం ద్వారా హక్కుల రికార్డును అందించడం ఈ పథకం లక్ష్యం. పైలట్ ప్రాజెక్ట్ కింద, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరా ఖండ్, రాజస్థాన్, హర్యానా అలాగే కర్ణాటకలో ఈ పథకం విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఇప్పుడు, ప్రజలకు ఆస్తి కార్డులను అందించడా నికి

(మిగతా 2లో..)

## టైటాన్ పరిశ్రమ ఏర్పాటుకు స్థల పరిశీలన



సంగారెడ్డి,అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలోని ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామ శివారులో జాతీయ పారిశ్రామిక ఉత్పత్తి మండలిలో టైటాన్ వాహనాల కంపెనీ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, అధికారులు పరిశీలించారు.బుధవారం ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ ఎల్గోయి గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న భారీ వాహనాల తయారీ పరిశ్రమ కోసం స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో టైటాన్ కంపెనీ ప్రతినిధులు రాష్ట్ర పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.




### గిరిజన వైద్య విద్యార్థినికి

# మంత్రి కేటీఆర్ ఆర్థిక సాయం



హైదరాబాద్,అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఎంబీబీఎస్ విద్యను అభ్యసిస్తున్న పేద గిరిజన విద్యార్థినికి మంత్రి కేటీఆర్ ఆర్థిక సాయం చేశారు. హైదరాబాద్ బోరబండ ప్రాంతానికి చెందిన తిరుపతి అనూష కిర్గిజిస్తాన్‌లో ఎంబీబీఎస్ చదువుతున్న ఆమెకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో ఆర్థిక కష్టాలను అధిగమించేందుకు అనూష తన తల్లితో కలిసి కూరగాయలు అమ్ముతుంది. అనూష పరిస్థితిని తెలుసుకున్న మంత్రి కేటీఆర్.. ఆమెకు ఆర్థికసాయం అందించారు. బోరబండలో నివాసముంటున్న అనూష.. ఎంబీబీఎస్‌లో మూడేండ్లలో 95 శాతం మార్కులు సాధించింది. ఈ నేపథ్యంలో ఆమె తన వైద్య విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం చేశారు కేటీఆర్. అనూష ఎంబీబీఎస్ ఫీజుల బాధ్యత తాను చూసుకుంటానని కేటీఆర్ భరోసానిచ్చారు. ఈ సందర్భంగా అనూషకు కేటీఆర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనూష వైద్య విద్యకు అండగా నిలిచిన మంత్రి కేటీఆర్‌కు అనూషతో పాటు ఆమె కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### రసాయన శాస్త్రంలో

# నోబెల్ బహుమతి వీరికే..



స్టాక్‌హెూం అక్టోబరు 06 ప్రజాపాలన ప్రతినిధి: : జర్మనీకి చెందిన బెంజమిన్ లిస్ట్, అమెరికాకు చెందిన డేవిడ్ మెక్‌మిలన్‌లకు 2021వ సంవత్సరానికి రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. అణు నిర్మాణం కోసం నూతన, సృజనాత్మక సాధనం అసిమెట్రిక్ ఆర్గనోకెటలిసిస్‌ను అభివృద్ధిపరచినందుకు వీరిని ఈ బహుమతికి రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఎంపిక చేసింది. రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతిని ప్రకటిస్తూ, అనేక కెమికల్ రియాక్షన్స్ కోసం ఆర్గానిక్ కేటలిస్ట్‌ను ఉపయోగించవచ్చునని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ తెలిపింది. సోలార్ సెల్స్‌లోని కాంతిని క్యాప్చర్ చేయగలిగే అణువులు, కొత్త ఫార్మాస్యూటికల్స్ వంటివాటిని పరిశోధకులు సమర్థవంతంగా అభివృద్ధిపరచడానికి ఈ రియాక్షన్స్ ఉపయోగపడతాయని

(మిగతా 2లో..)

# మీడియా ముందుకు వచ్చిన మాల మహానాడు జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు మేక వెంకన్న

హైదరాబాద్ అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి:ఎస్సీల వర్గీకరణ అనేది జాతీయ సమస్య అని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మరియు జాతీయ ఎస్సి కమిషన్ ఎస్సి వర్గీకరణను పలుమార్లు తిరస్కరించాయని, ఉష మెహ్రా కమిషన్ సైతం వర్గీకరణ చేయాలనీ ఎక్కడ చెప్పలేదని ఈ విషయాలన్నీ బీజేపీ శాసన సభ్యులకు తెలియదా? అని ప్రశ్నించిన మాల మహానాడు జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు మేక వెంకన్న.మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య ఆదేశానుసారం బుధవారం నాడు బంజారాహిల్స్ లోని మాల మహానాడు జాతీయ కార్యాలయంలో మాల మహానాడు జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు మేక వెంకన్న మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "అగ్రవర్గ రాజకీయ పార్టీలారా ఖబడ్దార్......!
ఎస్సీల (ఎస్సి వర్గీకరణ) జోలికొస్తే ఊరుకోం".

నిన్న తెలంగాణ శాసన సభలో జీరో అవర్ లో బి జె పి పార్టీకి చెందిన శాసన సభ్యుడు రఘునందన్ రావు ఎస్సీల వర్గీకరణ ఏమైందని ప్రశ్నించి పట్టు పట్టడం మాల మరియు మాల ఉప కులాల మనో భావాల్ని దెబ్బ తీశాయన్నారు. గతంలో ఎస్సి వర్గీకరణ చెల్లదని సుప్రీమ్ కోర్ట్ ధర్మాసనం ఇచ్చిన తీర్పు వారికీ తెలియదా? మరియు ఎస్సీల వర్గీకరణ అనేది జాతీయ సమస్య అని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మరియు జాతీయ ఎస్సి కమిషన్ ఎస్సి వర్గీకరణను పలుమార్లు తిరస్కరించాయని, ఉష మెహ్రా కమిషన్ సైతం వర్గీకరణ చేయాలనీ ఎక్కడ చెప్పలేదని ఈ



విషయాలన్నీ బీజేపీ శాసన సభ్యులకు తెలియదా? భారత ప్రధాన మంత్రి సైతం పార్లమెంటు సాక్షిగా ఎస్సీల వర్గీకరణకు మెజార్టీ రాష్ట్రాలు ఒప్పుకోవడం లేదని కేవలం 8 రాష్ట్రాలే ఒప్పుకున్నాయని కావున ఎస్సీల వర్గీకరణ సాధ్యపడదని పార్లమెంటులో ప్రకటించారు. ఈ విషయాలన్నీ బీజేపీ శాసన సభ్యులకు తెలియదా? అని ప్రశ్నిస్తున్నారు. బీజేపీ మరియు ఆర్ ఎస్ ఎస్ దళితుల్ని విభజించు పాలించు అనే కుట్రతో దేశంలో దళితుల మధ్య చీలికలు తెచ్చి రాజ్యాధికారానికి దూరంగా ఉంచాలని కుట్ర పన్నారని బీజేపీ వచ్చాక దేశంలో దళితుల పైన మానసిక భౌతిక మరియు శారీరక దాడులు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ఆవిర్భావంతోనే ఈ సమస్య సమసిపోయిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటె ఎస్సీలలో అత్యంత వెనకబడి ఉన్న ఉపకులాలకు పైకి తీసుకురావడానికి సుప్రీం కోర్టు చెప్పినట్లు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణాలో మాలల కంటే మాదిగలు వారి జనాభా కంటే ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నారని ఉష మెహ్రా కమిషన్ తెలిపింది మీ స్వార్థ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దళితుల్ని విభజించి పాలించవద్దని కాలం చెల్లిన ఎస్సీల వర్గీకరణను మర్చిపోవాలని ఈ ప్రకటనలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనంద్ రావు, శేఖర్, దుర్గం బానయ్య, విష్ణు, మాల మహానాడు యూత్ అధ్యక్షుడు జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కట్టిన పన్నుల నుంచే నిధులు: ఈటల

(మొదటి పేజీ తరువాయి)

ఇవన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటి నుంచి, ఆయన సొంత భూమి అమ్మి, కూలీ పని చేసి ఇచ్చినట్లుగా మాట్లాడటం సరికాదన్నారు. ప్రజలు కట్టిన పన్నుల నుంచే నిధులు, పథకాలు ఇస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు. కేసీఆర్ కేవలం కాపాలాదారుడు మాత్రమే అన్నారు. ఈటల రాజేందర్‌కు కారు డ్రైవర్, వంట మనిషి, వడ్డించడానికి మనిషి కూడా ఉండకుండా చేస్తామని శపథం చేస్తున్నారన్నారు. తనతో ఉండే వాళ్లందరినా తీసుకు వెళ్తున్నారని, ప్రజలే తనకు అండగా ఉన్నారని, ఎన్ని ఇబ్బందులు పెట్టినా భరించే శక్తి తనకు ఉందన్నారు. ఇక్కడ డబ్బులు తనను ఓడించడానికే ఇస్తున్నారని, ప్రజల మీద ప్రేమతో కాదని రాజేందర్ తెలిపారు.

## జాతీయ స్థాయిలో గ్రామీణ ఆర్థికాభివృద్ధి.. స్వమిత్వా యోజనతో సాధ్యం అవుతుంది

(మొదటి పేజీ తరువాయి)

ఇది దేశమంతటా విస్తరించడం జరుగుతుందని మోడీ చెప్పారు. ఇప్పటి వరకు ఈ రాష్ట్రాల్లో 22 లక్షల కుటుంబాలకు సంబంధించిన ప్రాపర్టీ కా ర్డులు సిద్ధం చేశామని, మధ్యప్రదేశ్‌లో 3 వేలకు పైగా గ్రామాల్లోని 1.70 లక్షల కుటుంబాలకు అందించామని ఆయన చెప్పారు. స్వమిత్వా యోజన గ్రామస్తులను మూడవ పక్షాల నుండి రుణాలు తీసుకోకుండా కాపాడు తుందని మోడీ పేర్కొన్నారు. ఇప్పుడు, వారి ఆస్తి పత్రాల ఆధారంగా, వా రు బ్యాంకుల నుండి రుణాలు పొందుతారని ఆయన వెల్లడించారు. కొందరు వ్యక్తులు "చోటా హెలికాప్టర్" (చిన్న హెలికాప్టర్) అని పిలిచే డ్రోన్, గ్రామాలఅభివృద్ధి రూపురేఖలనుపూర్తిగా మార్చివేస్తుందని ప్రధాని తెలిపారు.

## రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి వీరికే

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంది. ఈ కేటలిస్టులు పర్యావరణ హితకరమైనవని, అదేవిధంగా వీటిని ఉత్పత్తి చేయడానికి అయ్యే ఖర్చు తక్కువ అని తెలిపింది. దాదాపు ఓ శతాబ్దం నుంచి నోబెల్ బహుమతులను రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అందజేస్తోంది. సైన్స్, సాహిత్యం, శాంతి కోసం విశేషంగా కృషి చేసినవారికి ఈ బహుమతిని ఇస్తుంది. నోబెల్ పురస్కారం క్రింద 1.14 మిలియన్ డాలర్లు అందజేస్తుంది.

## అల్మాస్ గూడా దశరథ్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



బాలాపూర్: అక్టోబర్6, ప్రజాపాలన ప్రతినిధి : బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ అల్మాస్ గూడా గ్రామంలో కాలనీ ప్రెసిడెంట్ దశరథ నాయక్ తనయుడు రాహుల్ నాయక్ మరణించిన సంగతి తెలిసి భౌతికకాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో పాటు టిఆర్ఎస్ అధ్యక్షులు రామ్ రెడ్డి ప్రజా ప్రతినిధులు. దశరథ్ నాయక్ కుటుంబాన్ని శోక సముద్రంలో మునిగి ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## 10వ డివిజన్లో హై మాస్ట్ లైట్లు ప్రారంభోత్సవం



మేడిపల్లి, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి:బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ న్యూహేమ నగర్ మరియు వెస్ట్ బాలాజి హిల్స్ కాలనీలో హై మాస్ట్ లైట్లను స్థానిక కార్పొరేటర్ బొమ్మక్ సుగుణ బాలయ్యతో కలసి మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ దొంతరబోయిన మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొమ్మక్ బాలయ్య, కృప సాగర్ ముదిరాజ్,10వ డివిజన్ కమిటి సభ్యులు, మరియు కాలనీల సభ్యులు పాల్గొన్నారు.

## దశరథ్ నాయక్ కుటుంబానికి మనోధైర్యం ఇచ్చిన అందెల



బాలాపూర్: అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: రాహుల్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుమారుడు లేని లోటు తల్లిదండ్రులకు తీర్చలేనిదని ఆవేదన వ్యక్తం చేసిన మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల. బడంగ్ పేట కార్పొరేషన్లోనీ అల్మాస్ గూడ తిరుమల నగర్ కాలనీ అధ్యక్షులు దశరథ్ నాయక్ కుమారుడు రాహుల్ నాయక్ మృతదేహానికి నివాళులర్పించిన మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. అనంతరం ఆయన మాట్లాడుతూ... అనారోగ్యంతో మృతి చెందిన యువకుడు రాహుల్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. మంచి భవిష్యత్తు ఉన్న యువకుడు చిన్న వయసులోనే కుటుంబానికి దూరం కావటం బాధాకరమన్నారు అందెల శ్రీరాములు. కుమారుడు లేని లోటు తల్లిదండ్రులకు తీర్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు, తండ్రి దశరథ్ కు మనోధైర్యం ఇవ్వాలని... వారికి ఎల్లవేళ్లల అండగా ఉంటానని శ్రీరాములు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, డివిజన్ కంటెస్టేడ్ కార్పొరేటర్ జక్కిడి మంజుల జంగారెడ్డి, శూరకర్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రవి, జయరాంరెడ్డి సహా బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి త్రోబాల్ క్రీడా పోటీలకు సిఆర్పిఎఫ్ టీం




ఎర్రుపాలెం అక్టోబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ నెల 2వ తేదీన నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ త్రోబాల్ పోటీల లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిఆర్పిఎఫ్ పాఠశాల నుంచి ఎనిమిది మంది విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి రాజశేఖర్, ప్రిన్సిపల్ డి అపర్ణ పేర్కొన్నారు. పాఠశాల నుంచి ఎనిమిది మంది విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికవ్వడం లో పాఠశాల ఆవరణంలో అభినందన సభ ఏర్పాటు చేసి ప్రిన్సిపల్ డి అపర్ణ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, అంకితభావం, కఠోర శ్రమ,ఈ స్థాయికి చేర్చిందని పాఠశాల లో చదువుతోపాటు క్రీడలకు సముచిత స్థానం ఇచ్చి ప్రోత్సహిస్తుందని, విద్యార్థులకు విద్య ఎంత అవసరమో క్రీడలు కూడా అంత ఉపయోగం ఉందని, క్రీడలతో నే రాష్ట్ర జాతీయ స్థాయి ఒలంపిక్స్ లెవెల్లో గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు ఇటువంటి అవకాశాన్ని వినియోగించుకోవాలని తమ క్రీడా భవితకు మార్గం రూపొందించుకోవాలని తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి లో పాల్గొని ప్రతి చోట పథకాలతో రావటం చాలా అభినందనీయమని ప్రిన్సిపల్ అపర్ణ పేర్కొన్నారు. ఎంపిక కాబడిన విద్యార్థులు ఈనెల 29-10-21 నుండి 31-10-21 వరకు హర్యానా రాష్ట్రంలోని ఎండి యూనివర్సిటీ లో జరిగే 29వ జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆశ జి కుమార్, వో యస్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు గిరి, వెంకట రాజు, శ్రీకాంత్, కిషోర్, గోపాలకృష్ణ, సబీనా, నవనీత తదితరులు జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఎంపికైన పదవ తరగతి విద్యార్థులు వి శ్రీతా రెడ్డి, టి నిజా రెడ్డి, ఎస్ వఫిజా, కె శిరీష, బి సంజయ్, ఎం సుభాష్, పి ప్రేమ్ కుమార్, జీ ప్రణీత్, మేనేజర్ గా టి భాస్కర్ రెడ్డి.

## రియల్ హీరో సోనుసూద్ విగ్రహావిష్కరణ



బోనకల్,అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని గార్లపాడు గ్రామానికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లు( కృష్ణ) అనే వ్యక్తి సోనుసూద్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లు ఒక్కడే తనపై ప్రేమతో విగ్రహావిష్కరణ చేయాలనుకుని సొంత ఖర్చులతో తనకున్న ప్రేమతో విగ్రహం పెట్టాలనుకునే అనుకున్నాడు. గుర్రాల వెంకటేశ్వర్లు.మాట్లాడుతూ సోనుసూద్ కార్యక్రమాలు చేసే ప్రతి ఒక కార్యక్రమం నచ్చి అతను సొంతంగా 40 వేల రూపాయల నగదు తో విగ్రహావిష్కరణ చేయాలనుకున్నాడు. ఆయన ఒక విలన్ తనకు మాత్రం హీరో అనిరియల్ హీరో సోను సూద్ పై అభిమానం రోజు రోజుకూ పెరుగుతోంది. కరోనా సమయంలో చాలామందికి కొన్ని వేల కుటుంబాలకు సహాయపడి రియల్ హీరోగా పేరు తెచ్చుకున్న సోను సూద్ పై ప్రేమ పల్లెల వరకూ పాకింది. తన అభిమాన నటుడు పై ఉన్న ప్రేమ తో సోనూసూద్ విగ్రహాన్ని తన గ్రామంలో విగ్రహావిష్కరణ చెయ్యాలనుకున్నారు.తన కల సహకారం చేసుకునేందుకు ఖమ్మం జిల్లాలోనే సోను సూద్ విగ్రహాన్ని మొట్టమొదటిగా తీసుకొచ్చిన వ్యక్తి బోనకల్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లు( కృష్ణ ) అనేత యువకుడు అభిమానం తో సోనుసూద్ విగ్రహాన్ని గ్రామానికి తీసుకు వచ్చారు. పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు సోనుసూద్ విగ్రహాన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తన కల సహకారము అవుతున్నందుకు సంతోషం వ్యక్తపరిచారు. త్వరలోనే విగ్రహావిష్కరణ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ , గార్లపాడు ఎంపీటీసీ మొక్కపాటి అప్పారావు, సోను సూద్ అభిమానులు గుర్రాల వెంకటేశ్వర్లు, మరియమ్మ ,వేణు విష్ణు వారి కుటుంబ సభ్యులు అశోక్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ ను పరామర్శించిన ప్రొఫెసర్ పివై రమేష్ ,డా.కొరాని రవీందర్

కూకట్ పల్లి :(ప్రజాపాలన) ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారు ఢిల్లీలో ఒక సమావేశానికి వెళ్లిన సందర్భంలో బాత్ రూంలో జారిపడినందువలన తన కాలికి శస్త్ర చికిత్స చేసుకొని హైదరాబాద్ కి వచ్చిన సందర్భంగా వారి నివాసంలో కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకుల అసోసియేషన్ అధ్యక్షుడు మరియు తెలంగాణ అంబేద్కర్ సంఘం గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ పివై రమేష్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రో.డా.కొరాని రవీందర్ తెలంగాణ అంబేద్కర్ సంఘం శేరిలింగంపల్లి గౌరవ అధ్యక్షులు కోడిచెర్ల రాము . శేరిలింగంపల్లి అధ్యక్షులు జల్లే విజయ్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.ఈ సందర్భగా ప్రొ.పివై రమేష్ మాట్లాడుతూ దళిత జాతి ముద్దుబిడ్డ తన ఉద్యమ స్ఫూర్తితో వికలాంగులకు, వితంతువులకు పించన్ దగ్గరనుండి తెలంగాణ ఉద్యమం వరకు ఎందరికో మేలు చేసిన సామాజిక ఉద్యమ నాయకుడు మంద కృష్ణ మాదిగ అన్న గారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఈ నెల 12న ఎంఎస్పి పార్టీ చైతన్య యాత్ర

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (ప్రజాపాలన) :ఈ నెల 12న మహాజన సోషలిస్టు (ఎంఎస్పి) పార్టీ చేపట్టే మహాజన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని, మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చేపడుతున్నట్లు, ఎం ఎస్పి పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్ మాదిగ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేగుంట మహేష్ మాట్లాడుతూ 90% వర్గాల పార్టీగా మహాజన సోషలిస్టు పార్టీ ప్రజల ముందుకు వచ్చిందని అన్ని వర్గాలు కలిసి ఈ మహా జనచైతన్య యాత్ర సదస్సుకు హాజరుకావాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అన్ని కుల సంఘాలు అన్ని వర్గాల ప్రజలు ఈ సదస్సుకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు.

# 'ముందస్తు' చాణక్యం!!

(మొదటి పేజీ తరువాయి)

**కేసీఆర్ కు చెక్ పెట్టే వ్యూహాల్లో బీజేపీ, కాంగ్రెస్**

తెలంగాణ రాష్ట్రంలో ఈసారి సీఎం కేసీఆర్ కు చెక్ పెట్టాలని, ఈసారి ఎన్నికల్లో కెసిఆర్ పాలనకు చరమగీతం పాడాలని అటు బిజెపి రథసారథి బండి సంజయ్, కాంగ్రెస్ పార్టీ రథసారథి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారు. అందులో భాగంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లడానికి, ప్రస్తుత అధికార టీఆర్ఎస్ పై ప్రజలలో ఉన్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. సభలు, సమావేశాలు, నిరసనలు ర్యాలీలు, పాదయాత్రలతో హోరెత్తిస్తున్నారు. నిత్యం సీఎం కేసీఆర్ ను టార్గెట్ చేస్తూ విరుచుకుపడుతున్నారు. ఇక ప్రతిపక్షాల దూకుడును గమనిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని ఎప్పటికప్పుడు సేకరించే పనిలో ఉన్నారు.

**వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ముందస్తుకు కేసీఆర్.. నిర్ణయాలపై రాజకీయ వర్గాల దృష్టి**

ఈ క్రమంలోనే మళ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. వచ్చే సంవత్సరం ద్వితీయార్థంలో సీఎం కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళతారని అభిప్రాయం బలంగా వినిపిస్తున్న సమయంలో తాజాగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, చేస్తున్న ప్రకటనలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. వివిధ పథకాలను ప్రకటిస్తూ, పథకాల అమలుకు కేసీఆర్ చెబుతున్న గడువు ముందస్తు ఎన్నికల ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేదిగా కనిపిస్తుంది. మూడు నెలల తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తామని, 80 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కెసిఆర్ ప్రకటించడం కూడా అందులో భాగంగానే అని భావిస్తున్న పరిస్థితి ఉంది. జాబ్ నోటిఫికేషన్లు జారీ చేసి నిరుద్యోగులను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నంలో భాగంగా కెసిఆర్ దృష్టి సారించనున్నారు.

**దళిత బంధుపై సంచలన ప్రకటన .. ప్రజలతో మైండ్ గేమ్**

ఇదే సమయంలో దళిత బంధు పథకం విషయంలో కూడా సీఎం కేసీఆర్ సంచలన ప్రకటన చేశారు. రాష్ట్రంలో 100 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 100 కుటుంబాలు చొప్పున ఈ ఆర్థిక సంవత్సరంలోనే దళిత బంధు పథకాన్ని వర్తింప చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. అంతేకాదు వచ్చే మార్చిలోపు మూడు వేల కోట్ల వరకు ఖర్చు చేస్తామని, కేవలం హుజురాబాద్ బై ఎలక్షన్స్ కోసమే దళిత బంధు తీసుకురాలేదని, ఈ స్కీమ్ ను రాష్ట్రమంతా అమలు చేస్తామని సీఎం కేసీఆర్ వెల్లడించారు . వచ్చే బడ్జెట్ లో దళిత బంధు కోసం 20 వేల కోట్ల రూపాయలు పెడతామని, బడ్జెట్లోనే దళిత ఎంపవర్మెంట్ కోసం వెయ్యి కోట్లు పెట్టామని కెసిఆర్ పేర్కొన్నారు. ఒకవేళ ముందస్తు ఎన్నికలకు వెళితే దళిత బంధు పథకాన్ని తాయిలంగా చూపించి దళిత బంధు కావాలా వద్దా అంటూ ప్రజలతో సీఎం కేసీఆర్ మైండ్ గేమ్ ఆడతారు అని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**పోడు భూములకు గిరిజనులకు హక్కులు ఇస్తామన్న కేసీఆర్**

అంతేకాదు పోడు సాగు చేసుకుంటున్న ఎస్టీల నుండి తర్వాత అప్లికేషన్లు తీసుకొని వారికి పోడు భూములపై హక్కులు కల్పించే ప్రయత్నాలు మొదలుపెడతామని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. అర్హులైన గిరిజనులకు మొదటిదశలో హక్కులు కల్పిస్తామని గిరిజనేతరులకు హక్కులు కల్పించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని కేసీఆర్ పేర్కొన్నారు. పోడు భూములపై హక్కులు కల్పించడం ద్వారా గిరిజన ఓటు బ్యాంకును కొల్లగొట్టే పని మొదలు పెట్టబోతున్నారన్న సంకేతం కనిపిస్తుంది. రాష్ట్రంలో అటవీ భూములలో పోడు చేస్తున్న వారికి చుక్కలు చూపించేలా,అటవీ భూములను స్వాధీనం చేసుకునేలా అటవీ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కెసిఆర్, ఇప్పుడు పోడు భూముల విషయంలో ఇంత సానుకూలంగా స్పందించడం వెనుక ముందస్తు ఎన్నికల వ్యూహం ఉందన్న చర్చ సాగుతుంది.

**కేంద్రంలో భవిష్యత్ లో మనం శాసించే ప్రభుత్వమే, కేసీఆర్ ఢిల్లీ పర్యటనల వెనుక ముందస్తు వ్యూహం**

ఇదే సమయంలో కేంద్రంలో మనం శాసించే ప్రభుత్వమే రావొచ్చు అంటూ, కేంద్రంలో మనకు చోటు దక్కవచ్చు అంటూ తాజాగా అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ తాజాగా చేసిన వ్యాఖ్యలు, ఇటీవల కాలంలో వరుసగా కెసిఆర్ చేస్తున్న ఢిల్లీ పర్యటనలు, సంచలన ప్రకటనలు, తీసుకొస్తున్న పథకాలు అన్నీ మళ్లీ కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళతారేమో అన్న అనుమానాలకు ఊతమిస్తోంది. ఇటీవల కాలంలో కేంద్రమంత్రులతో, ముఖ్యంగా అమిత్ షా తో సమావేశాలు నిర్వహిస్తున్న కేసీఆర్ తీరు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కెసిఆర్ చేస్తున్న వ్యాఖ్యలు, ఆయన నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రంలో ముందస్తు ఖాయమే అన్న భావనకు కారణమవుతున్నాయి.

## ఓల్డ్ ఏజ్ హెూమ్ లో విశేష అన్నదానం కార్యక్రమం



బాలాపూర్: అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లెలగూడ గీతాంజలి లైయన్ క్లబ్ పి ఆర్ ఓ వేణుమాధవ్ మిత్రుడు అంజన్ రెడ్డి పుట్టినరోజు శుభ సందర్భంగా జిల్లెలగూడ లో ఉన్న శ్రీ కీర్తన ఓల్డ్ ఏజ్ హెూమ్ లో వృద్ధుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకుని ఆ వృద్ధులందరికీ విశేష అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. లైయన్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.... నా మిత్రుని జన్మదిన వేడుకలు మా తాతయ్యల, తండ్రులు మధ్యన జరుపుకుంటున్నటు ఆనందంగా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి ప్రకాష్, అనిల్ కుమార్, అనిల్, హేమంత్, నరేందర్, అదేవిధంగా కాలనీ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

## శ్రీ వైభవలక్ష్మీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు



వికారాబాద్ బ్యూరో 06 అక్టోబర్ ప్రజాపాలన : 7 అక్టోబర్ 2021 గురువారం నుండి 15 అక్టోబర్ 2021 శుక్రవారం వరకు శ్రీదేవీ శరన్నవరాత్రి మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరుపబడునని శ్రీ వైభవలక్ష్మీదేవి ఆలయ ప్రధాన అర్చకులు విక్రమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొమ్మిది రోజులు పాటు వివిధ అలంకరణలతో శ్రీ వైభవలక్ష్మీదేవి అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. మొదటి రోజు శైలపుత్రి దేవిగా అమ్మవారు దర్శనమివ్వనున్నారని పేర్కొన్నారు. ఉదయం 5:00గం.లకు సుప్రభాత సేవ, మహా అభిషేకము, 11:00గంటలకు లలితాసహస్రనామ పారాయణం తదుపరి మహా హారతి తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించబడునని స్పష్టం చేశారు. భక్తులు అందరూ కోవిడ్ నిబంధనలను పాటిస్తూ అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ వ్యవస్థాపకులు తమ్మలి రమేష్ తెలిపారు.

## బతుకమ్మ పండుగ..
## తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఆనందం



బాలాపూర్: అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ఆడబిడ్డలందరికీ తీరొక్క పువ్వుల తెలంగాణ పండగ, తెలంగాణ సంస్కృతి చిహ్నంగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేషన్ మేయర్. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదరుగుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని ఆమె చేతుల మీదగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ప్రజలందరికీ ఎంగిలి పువ్వు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఆడబిడ్డ లందరికీ తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి చిహ్నంగా భావిస్తారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి, కార్పొరేషన్ స్థానిక కార్పొరేటర్ల తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గుడెపు ఇంద్రసేన, రామోజీ అమిత శ్రీశైలం చారి, కోఆప్షన్ సభ్యుడు జగన్మోహన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, సిబ్బందిపాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు తిరుమలాపూర్



కొడిమ్యాల, అక్టోబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల తిరుమలాపూర్ న్యాయవిజ్ఞాన సదస్సు లో సర్పంచ్ పద్మ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో న్యాయవాదులు ప్రజలకు న్యాయవ్యస్థ గురుంచి మోటార్ వాహనాల గూర్చి ప్రమాదాల గూర్చి భూమి వివాదాల గూర్చి గ్రామంలో అల్లర్లు గొడవలు చేసుకోకుండా ప్రజలు శాంతిగా పండగలు జరుపుకోవాలని సూచనలు ఇచ్చారు. సర్పంచ్ పద్మ మాట్లాడుతూ న్యావాదులు మాగ్రామ ప్రజలకు మంచి అవగాహనా కలిపించారని ప్రజలు ఇకనుండి న్యావాదులు చేపినవిదంగా యువత మంచి మార్గంలో నడుచుకోవాలని గ్రామప్రజలను కోరారు. ఇట్టి కార్యక్రమంలో న్యావాదులు బండ బాస్కర్ రెడ్డి, డబ్బు లక్ష్మ రెడ్డి, భూమి రమణ, గుడికందుల మహేష్, శ్రీనివాస్, నాయకులూ మాజీ ఎం పి టి సి మల్లేష్ యాదవ, మాజీ సర్పంచ్ హరేందర్, కోలకని సత్యం, పెంకాసుల మల్లయ్య, సురేష్ రావు, మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం





కోరుట్ల, అక్టోబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అదేశాలమేరకు కోరుట్ల పట్టణంలో జాతీయ రహదారి అర్డిఓ కార్యాలయం ముందు మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు. వీరు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ని మైనారిటీల సంక్షేమనికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని మైనారిటీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి. రూ .10వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వాన్నీ కోరారని, మంగళవారం తెలంగాణ రాష్ట్ర శాసన మండలి లో మైనారిటీల సమస్యలపై జీవన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం ముస్లిం, మైనారిటీలు సామాజికంగా ఆర్ధికంగా వెనకబడి పోయారని ప్రత్యేక ఉపాధి కల్పనకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం వైస్సార్ ఆధ్వర్యంలో మైనార్టీల సంక్షేమనికి, 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని సంకల్పించినప్పటికి కోర్ట్ ఆదేశాలతో రిజర్వేషన్ లు 4 శాతానికి పరిమితమయ్యాయి అన్నారు,అప్పటి 4 శాతం రిజర్వేషన్ లతోనే నేటి వరకు మైనారిటీలు విద్య ,ఉద్యోగ రంగాల్లో రాజకీయాల్లో, రిజర్వేషన్ పొందుతున్నారు,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మైనారిటీలకు 4 నుంచి 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ కేంద్రం సహరించక పోవడంతో రిజర్వేషన్లు 4 శాతానికి పరిమితయ్యాయని,రిజర్వేషన్ 12 శాతం కల్పించక పోయినప్పటికీ 12 శాతం నిధులు కేటాయింపు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం కల్గివుందన్నారు,2015లో మైనారిటీల స్థితి గుతులపై అధ్యయనం చేయడానికి సుధీర్ కమిటీ ఏర్పాటు చేయడంతో నామ మాత్రంగానే మిగిలింది అన్నారు 99 శాతం మైనారిటీలు అర్బన్ ప్రాంతంలకు తరలి వెళ్లారని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉపాధి కల్పన చర్యలు తీసుకోకపోవడంతో గల్ఫ్ దేశాలకు అధికంగా వలసపోతున్నారన్నారు,ఎక్కువ శాతం మైనారిటీలు డ్రైవర్లు, ఫ్రూట్ వెండర్లు,టీ స్టాల్,చిన్న చిన్న వ్యాపారామ్,చేసుకుంటూ స్వయం ఉపాధి పొందుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం సామాజికంగా వెనక బడిన మైనారిటీలకు కేయయించిన బడ్జెట్ ఏ విధంగా ఉపకరించడం లేదన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న షాధి ముబారక్ పథకం మంచి పథకామని,మైనారిటీ గురుకులల ఏర్పాటు తో కొంత మేర మైనారిటీల పిల్లలకు విద్య అందుతుందన్నారు ,గతంలో సీఎం కేసీఆర్ మైనారిటీ సాబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటికి కార్యరూపం దాల్చలేదు అన్నార.మైనార్టీలకు కేటాయిస్తున్న బడ్జెట్ లో 65 శాతంనిధులు కేవలం షాధిముబారక్.గురుకుల పాఠశాలకు ఖర్చు చేస్తున్నారని మిగతా 35 శాతం తో మైనారిటీల సామాజిక వెనుకబాటుతనం దూరం కాదన్నారు, ఇప్పటి కైనా రాష్ట్ర ప్రబుత్వం మైనారిటీల సంక్షేమ నికి చర్యలు తిసుకోవలని మైనారిటీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి 10 వేలకోట్ల బడ్జెట్ కేటాయించి మైనారిటీల ఉపాధి కల్పన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని నిండు సభలో ఒక పక్క నిలదిస్తూనే .ప్రభుత్వానికి సూచనలు ఇచ్చిన జీవన్ రెడ్డి గారికి కృతజ్ఞతతో రాష్ట్ర మైనారిటీల పక్షణ ఈరోజు పాలాభిషేకం చేశామని ఎల్లవేళలా ప్రభుత్వ న్నీ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు జీవన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తిరుమల గంగాధర్, నాయిమ్,జిల్లాకిసన్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్,యూత్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్,మాజీ కౌన్సిలర్ సోగ్రాభి,మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏఆర్ అక్బర్,తుపాకుల భూజన్న ముదిరాజ్,యండి రహీం,యండి నసీర్,యండి జనిల్,సయ్యద్ రహీం,యండి యూసుఫ్,షోహెల్, ఫాక్రోద్దీన్,యాకుబ్,యండి అన్వర్,ముజమ్మిల్, రిజ్వాన్, తైసిన్, అదిల్, అజ్జు, నిజం,ఆర్షద్,ఆహ్మద్, పాయజ్,నవిద్,ఇషాక్, ముజాహిద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 06 అక్టోబర్ ప్రజాపాలన : పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో చేయూతనందిస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ధారూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డెటగావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల ప్రజారోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం పుష్కలంగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. అనారోగ్యానికి గురై దవాఖాన ఖర్చులకోసం కష్టాలు పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముచ్చర్ల సంతోష్ కుమార్ గ్నుప్తా, పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, హరిదాస్ పల్లి పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ నాయక్, పార్టీ మాజీ అధ్యక్షులు కోస్నం వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ రాములు, రైతు సంఘం అధ్యక్షులు లక్ష్మయ్య, హరిదాస్ పల్లి పిఏసిఎస్ వైస్ చైర్మన్ కృష్ణ, సర్పంచులు చంద్రమౌళి, అమర్నాథ్, ప్రభాకర్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ చంద్రయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షులు అనంతయ్య, మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, నాయకులు శివ కుమార్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజీవీబీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు



మధిర అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి:గ్రామీణ ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బాంక్ బంజారా కాలనీ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ యామిని శాంతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే విధిగా ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన,జీవన జ్యోతి భీమా యోజన,అటల్ పెన్షన్ యోజన,జనరల్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు.తద్వారా 24 లక్షల రూపాయల వరకు లబ్ధి పొందే వీలుందని సూచించారు.ప్రజలకు పొదుపు,ఇన్సూరెన్స్ యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు వైవీ రావు మ్యాజిక్ షో ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో బాంక్ ,ఐకేపీ,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నడుం బిగించిన యువ నాయకుడు: ఆళ్ల మోహన్ రావు



బోనకల్, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని పెద్ద బీరవెల్లి గ్రామంలో వాళ్ల మోహన్ రావు అనే యువకుడు గ్రామంలోఎవరో వస్తారు,ఎదో చేస్తారని ఎదురుచూడకుండా తను స్వయంగా తన సొంత ఖర్చులతో గ్రామంలో ఒక్కో సమస్య పరిష్కరా దిశగా నడుంబిగించి తనదైన శైలిలో గ్రామ ప్రజలు తనని సంప్రదించగానే పని చేసి పెడుతూ పలువురి మన్నలు పొందుతున్నాడు. గ్రామ వాసిఅయినా ఆళ్ల మోహన్ రావు స్థానిక పెద్దబీరవల్లి గ్రామంలో రైతులు గతంలో వైరా,మధిర వైపుగా ప్రయాణం చేయాలన్నా,తమ పొలాలకు వెళ్లాల్సి వచ్చిన జానకిపురం మీదుగా తిరిగి రావాల్సి ఉండేది.ఏళ్ల తరబడి ఉన్న ఆ గ్రామ సమస్యను పెద్దలు,రైతులు కూర్చుకొని మాట్లాడుకుని ఈశాన్య రోడ్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుని రైతులు స్వచ్ఛందగా తమ భూములను ఇచ్చి,కొంత మేర ఖర్చు చేసి ఏర్పాటు చేసుకున్నారు.గత రెండు మూడు సంవత్సరాలుగా ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరద ధాటికి మెటల్ రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయి గుంతలు మయంగా మారడంతో ప్రయాణికులుకు తీవ్ర ఇబ్బందులు కలగడంతో గ్రామ ప్రజలు,పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, ఆళ్ల మోహన్ రావును సంప్రదించి మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. తను స్పందించి వెంటనే బుధవారం జేసీబీ ఏర్పాటు చేసి రోడ్డు యొక్క సైడ్ డ్రైన్లు పూడిక తీసి గుంతలు పూడ్చి వేసే కార్యక్రమాన్నీ గ్రామ సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ,పంచాయతీ కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సీసీ రోడ్డు మంజూరు చేసి రైతుల కష్టాలు తీర్చాలని కోరారు .ఈ కార్యక్రమంలో యనమద్ది నాగేశ్వరరావు,ఆళ్ల ప్రసాద్,నాగటి లక్ష్మీనారాయణ, యువకులు ఆళ్ల మురళి,పంది రామారావు,భోగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన

**సంపాదకీయం**

**గురువారం 07,అక్టోబరు 2021**


## రైతాంగం - విప్లవం

ఇప్పుడు జరుగుతున్న రైతుల పోరాటం సామాన్యమైనదేమీ కాదు. ఏవో కొన్ని ఆర్థిక కోర్కెలకే పరిమితమైన పోరాటం కాదిది. ఇచ్చిపుచ్చుకునే పద్ధతిలో చర్చలు జరిపి పరిష్కరించుకునేది కాదు. ప్రభుత్వం ప్రజలవైపు ఉన్నదో, లేక అంతర్జాతీయ బడా పెట్టుబడి వైపు ఉన్నదో బాహాటంగా ప్రకటించాల్సిన తప్పనిసరి పరిస్థితిని ఈ పోరాటం కల్పిస్తున్నది. ఇంతవరకూ ఈ ప్రభుత్వం అంతర్జాతీయ బడా పెట్టుబడి వైపే నిలిచి వ్యవహరిస్తోంది. అదే విషయాన్ని ఇక ఈ ప్రభుత్వం బాహాటంగా కూడా ప్రకటిస్తే అంతకన్నా ఈ దేశంలో ప్రజాస్వామ్యానికి పెద్ద విఘాతం మరొకటి ఉండదు.మారుతున్న కాలంతోబాటు పెట్టుబడిదారీ విధానం మారుతున్నట్టే మార్క్సిస్టు సిద్ధాంతం కూడా కాలంతోబాటు పెంపొందుతూ వుంటుంది. అందుకే అదొక సజీవమైన సిద్ధాంతం. పెట్టుబడిదారీ విధానాన్ని అధిగమించి ముందుకు పోయే విప్లవ క్రమంలో రైతాంగం నిర్వహించే పాత్ర గురించి మార్క్సిస్టు సిద్ధాంతంలో గణనీయంగా మార్పులు చోటు చేసుకున్నాయి. వాటిని నేనిప్పుడు చర్చిస్తాను. "జర్మనీలో రైతాంగ పోరాటం" అన్న గ్రంథంలో ఫ్రెడరిక్ ఎంగెల్స్ పెట్టుబడిదారీ విధానాన్ని విప్లవం ద్వారా అంతం చేయాలంటే కార్మిక వర్గం రైతులలో వివిధ తరగతులతోను, వ్యవసాయ కార్మికులతోను సంఘటన నిర్మించాల్సిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పాడు. ఐనప్పటికీ, విప్లవంలో రైతాంగం పాత్ర ఏమిటి అన్న విషయంమీద మార్క్సిజం చాలా కాలం వరకూ అస్పష్టంగానే ఉంది. రెండవ ఇంటర్నేషనల్ యొక్క ప్రధాన సిద్ధాంతకర్త కార్ల్ కాట్స్కీ. ఎడ్వర్డ్ బెర్న్‌స్టీన్ యొక్క రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడి మార్క్సిస్టు సిద్ధాంత విప్లవకర స్వభావాన్ని నిలబెట్టినవాడు కార్ల్ కాట్స్కీ. ఆ కాట్స్కీ కూడా "రైతులకు భూస్వాములకు నడుమ సంబంధాల విషయంలో పట్టణ విప్లవోద్యమం (కార్మిక వర్గం) తటస్థంగా ఉండాలని" భావించాడు. ఈ విషయాన్ని నదెజ్దా కృపస్కయా తన గ్రంథం "లెనిన్ జ్ఞాపకాలు"లో పేర్కొన్నది. "కాట్స్కీ తీసుకున్న ఈ వైఖరితో లెనిన్ ఇబ్బంది పడ్డాడు. కాట్స్కీ చెప్పినది పశ్చిమ యూరప్ దేశాలలో ఉన్న సంబంధాలరీత్యా ఆ వరకూ సబబే అయివుండవచ్చునని సర్ది చెప్పుకుని రష్యా విప్లవం వరకు వచ్చేసరికి మాత్రం విప్లవం రైతాంగంతో సంఘటన ఏర్పరచుకుంటేనే సాధ్యపడుతుందని లెనిన్ భావించాడు" అని కృపస్కయా తెలిపింది. ఎంగెల్స్ చేసిన ప్రతిపాదన నుండే మొదలుబెట్టి లెనిన్ ఈ విషయంలో రూపొందించిన వైఖరి ఆ తర్వాత శతాబ్దం పాటు మౌలిక మార్క్సిస్టు వైఖరిగా కొనసాగింది. లెనిన్ వాదన ఈ విధంగా ఉంది : పెట్టుబడిదారీ విధానం ఆలస్యంగా మొదలైన దేశాలలో, అప్పటికే కార్మికవర్గం నుండి సవాలు ఎదుర్కొంటున్న పెట్టుబడిదారులు ఫ్యూడల్ భూస్వాములతో పొత్తు కలిపారు. భూస్వాముల ఆస్థిపై దాడి జరిగితే, ఆ తర్వాత ఆ దాడి పెట్టుబడిదారుల ఆస్థి మీదకు కూడా విస్తరించవచ్చునని వారు భయపడ్డారు. అంతకు ముందు దశలో ఈ పెట్టుబడిదారులే భూస్వాముల ఆస్థిహక్కుపై చావుదెబ్బ తీశారు. 1789లో ఫ్రాన్స్‌లో జరిగిన బూర్జువా విప్లవంలో ఈ విధంగానే చేశారు. ఐతే ఆ తర్వాత దశలో (పెట్టుబడిదారీ విధానం ఆలస్యంగా మొదలైన దేశాలలో) భూస్వాముల భూములను రైతాంగానికి పంపిణీ చేసి ఆ భూస్వాముల సామాజిక శక్తిని దెబ్బ తీసేవిధంగా వ్యవహరించడం మానుకున్నారు. దాని వలన రైతాంగపు ప్రజాతంత్ర డిమాండ్లు నెరవేరకుండా అలానే ఉండిపోయాయి. ఆ రైతాంగపు ఆకాంక్షలు నెరవేరాలంటే అది కార్మికవర్గ నాయకత్వాన నడిచే ప్రజాతంత్ర విప్లవం ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది. అందుకే ఆ విప్లవంలో కార్మికవర్గం రైతాంగాన్ని తన మిత్రుడుగా కలుపుకోవాలి. అందుచేత కార్మికవర్గ నాయకత్వాన ప్రజాతంత్ర విప్లవం సంపూర్ణంగా జయప్రదం కావాలంటే కార్మిక-కర్షక ఐక్య సంఘటన అవసరం అని లెనిన్ ప్రతిపాదించాడు. అక్కడి నుంచి కార్మికవర్గం సోషలిస్టు విప్లవం సాధించాలన్న తన లక్ష్యం దిశగా ముందుకు సాగాలి. ఆ విప్లవ దశకు అనుగుణంగా రైతాంగం లోని వివిధ తరగతులలోని తన మిత్రులను ఎంపిక చేసుకుంటూ, తదనుగుణంగా సంఘటనను మార్చుకుంటూ కార్మికవర్గం ముందుకు పోవాలి. మెన్షివిక్ ప్రతినిధులు ప్రజాతంత్ర విప్లవం విజయవంతం కావాలంటే కార్మికవర్గం ఉదారవాద బూర్జువా వర్గంతో (లిబరల్ బూర్జువాయిజీ) సంఘటన కట్టాలని వాదించారు. ఆ ఉదారవాద బూర్జువా వర్గం భూస్వామ్య వర్గంతో విడగొట్టుకోడానికి సిద్ధపడదని, అందుచేత అది రైతాంగానికి ద్రోహం చేస్తుందని, కనుకనే కార్మికవర్గం రైతాంగంతో సంఘటన ఏర్పరచుకోవాలని, అప్పుడే ప్రజాతంత్ర విప్లవం విజయం సాధించగలుగుతుందని లెనిన్ అన్నాడు. ఉదారవాద బూర్జువా వర్గంతో సంఘటన కడితే తన కాళ్ళకు కార్మికవర్గం తానే బంధాలు వేసుకున్నట్టు అవుతుందని, ప్రజాతంత్ర విప్లవం పూర్తి కాకుండా మధ్యలోనే నిలిచిపోతుందని వివరిస్తూ లెనిన్ మెన్షివిక్కుల వాదనను ఖండించాడు. ప్రజాతంత్ర విప్లవం విజయవంతంగా పూర్తి కావాలంటే కార్మిక-కర్షక ఐక్య సంఘటన ద్వారా మాత్రమే సాధ్యం. అదే ఉదారవాద బూర్జువా వర్గంతో ఐక్య సంఘటన కడితే ఆ ప్రజాతంత్ర విప్లవానికి ద్రోహం జరుగుతుంది. అందుకే విప్లవానికి ముందు బోల్షివిక్ పార్టీ తన కార్యక్రమంలో "కార్మిక-కర్షక ప్రజాతంత్ర నియంతృత్వం" (డెమోక్రటిక్ డిక్టేటర్‌షిప్ ఆఫ్ ది వర్కర్స్ అండ్ పెజెంట్స్) అని పేర్కొని, ఆ తర్వాత అది "శ్రామికవర్గ నియంతృత్వం"గా పరిణామం చెందుతుందని ప్రకటించింది. ఆ తర్వాత శతాబ్దకాలం పాటు మూడవ ప్రపంచ దేశాలలోని విప్లవోద్యమాలకు ఈ అవగాహనే మార్గదర్శిగా ఉంది. లెనిన్ అనంతర కాలంలో జరిగిన వివిధ పరిణామాలు లెనిన్ విశ్లేషణ ప్రాధాన్యతను, కార్మిక-కర్షక ఐక్య సంఘటన ప్రాధాన్యతను మరింతగా బలపరిచేలా ఉన్నాయి. లెనిన్ వివరించిన కారణాలే గాక మరికొన్ని ఇతర కారణాలు కూడా తోడై ఈ ప్రాధాన్యతను నొక్కి చెప్తున్నాయి. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిక్యత పెరిగి దాని పెత్తనం కింద నయా ఉదారవాద విధానాలు మొదలవడంతో రైతాంగ వ్యవసాయంలోకి దేశీయ, అంతర్జాతీయ బడా పెట్టుబడి చొరబడడం పెరిగింది. అంటే నేటి రైతాంగం భూస్వామ్య వర్గం నుంచి మాత్రమే కాక గుత్తపెట్టుబడి నుంచి కూడా దోపిడీని, అణచివేతను ఎదుర్కొంటున్నారు. మామూలుగా స్వేచ్ఛా మార్కెట్ విధానంలో, పెట్టుబడిదారులు తమలో తాము పోటీ పడిన కాలంలో వచ్చిన మామూలు స్థాయి లాభాలకన్నా సూపర్ లాభాలు గుత్త పెట్టుబడి (తమలో తాము పోటీ పడే స్థితి లేకుండా పోయినప్పుడు) ఆర్జిస్తుంది. అదనపు విలువ రేటును పెంచడం ద్వారా కార్మికుల నుండి దోచుకోవడమే కాకుండా చిన్న పెట్టుబడిదారులను, రైతులను, ఇతర చిన్న ఉత్పత్తిదారులను సైతం దోచుకుంటుంది. వ్యాపారం యొక్క నియమాలను తమ వర్గానికి అనుకూలంగా మార్చుకోవడం, అందుకోసం ప్రభుత్వాన్ని ఒక సాధనంగా వినియోగించుకోవడం ద్వారా ఈ దోపిడీ సాగుతుంది. ఉదాహరణకు: ఇంతవరకూ రైతులకు ఇచ్చిన సబ్సిడీలను తగ్గించి ఆ మొత్తాన్ని రాయితీగా గుత్త పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్నది. ఒకవైపు గుత్త పెట్టుబడిదారుల రాయితీలను పెంచి ఇంకోవైపు రైతులకు మద్దతు ధరలను గ్యారంటీ చేయడానికి నిరాకరించితే రక్షణ లేని ఆ రైతులు తమ ఉత్పత్తులను ఆ గుత్త పెట్టుబడిదారులకే చౌకగా తెగనమ్ముకోవలసి వస్తుంది. ఆ విధంగా గుత్త పెట్టుబడిదారులు సూపర్ లాభాలనార్జిస్తారు. ఈ విధంగా రైతుల వైపు నుండి సంపదను తమ వైపుకు మళ్ళించడం ద్వారా మాత్రమే ఈ దోపిడీ సాగుతుందనుకోరాదు. ఆస్థులపై ఆధిపత్యాన్ని కూడా రైతుల నుండి తమ వైపుకు లాక్కుంటారు. నిజానికి ఈ రెండు రకాల పద్ధతులూ ఒకదానితో ఇంకొకటి ముడిపడే వుంటాయి. అంతిమ ఫలితంగా రైతాంగ వ్యవసాయం చితికిపోయి వారు పట్టణాలకు జీవనోపాధిని వెతుక్కుంటూ వలసలు పోతారు. నయా ఉదారవాద విధానాలలో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం దిగుమతిపై అంతవరకే ఉండే ఆంక్షలు తొలగిపోయిన కారణంగా అభివృద్ధి జరిగినా దాని వలన ఉపాధి కల్పన వృద్ధి రేటు తగ్గిపోతుంది. ఒకవైపు జిడిపి వృద్ధి రేటు పెరుగుతున్నా, ఉత్పాదకత వృద్ధి రేటు ఎంతగా పెరుగుతుందంటే ఉపాధి కల్పన వృద్ధి బాగా మందకొడిగా సాగుతుంది. ఇక జిడిపి వృద్ధి రేటు గనుక తగ్గిపోతే ఉపాధి కల్పన సమస్య ఇంకా తీవ్రమౌతుంది. ఒకపక్క దివాలా తీసిన, చితికిపోయిన రైతాంగం పట్టణాలకు ఉపాధి నిమిత్తం వలస పోతుంటే, వారిని ఇముడ్చుకునే విధంగా ఆర్థిక వృద్ధి ఉండదు సరికదా నిరుద్యోగ సైన్యం మాత్రం పెరిగిపోతుంది. అసలే యూనియన్లలో ఉండే కార్మికుల శాతం తగ్గిపోయింది. ఇప్పుడు ఈ అదనపు నిరుద్యోగ సైన్యం పెరిగిపోయినందు వలన ఆ యూనియన్లలో ఉండే కార్మికుల బేరసారాల శక్తి కూడా దెబ్బతింటుంది. పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని పంచుకోవడంలో వీరంతా పోటీ పడతారు. కొద్దిపాటి పని ఎక్కువ మంది మధ్య పంచుకోవలసి వస్తుంది. ఈ విధంగా చిన్నరైతు వ్యవసాయాన్ని దెబ్బ తీయడం మొత్తం శ్రామిక ప్రజలందరి జీవన పరిస్థితులనూ మరింత దిగజారుస్తుంది. ఈ కారణంగా కార్మిక-కర్షక ఐక్య సంఘటన ప్రాధాన్యత మరింతగా పెరిగింది. ప్రస్తుతం ఉన్న గుత్త పెట్టుబడిదారీ దశను దాటుకుని ముందుకు పోవాలంటే ఈ సంఘటన తప్పనిసరి. గుత్త పెట్టుబడిదారీ దశను దాటుకుపోవడం అంటే మళ్ళీ ఎప్పుడో గతించిపోయిన కాలానికి వెనక్కు మళ్ళడం కాదు. మొత్తం పెట్టుబడిదారీ దశనే దాటి నూతన వ్యవస్థ వైపు సాగడం. ఈ కోణం నుండి చూసినప్పుడు ప్రస్తుతం భారతదేశంలో సాగుతున్న రైతాంగ ఉద్యమం ఒక నిర్ణయాత్మక ప్రాధాన్యతను కలిగివుంది. గుత్త పెట్టుబడి చొరబాటుకు దారులు తెరిచి చిన్న రైతు వ్యవసాయాన్ని దెబ్బతీసేవిగా ఆ మూడు నల్ల వ్యవసాయ చట్టాలూ ఉన్నాయి గనుకనే రైతులు వాటికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఈ చట్టాలు తెచ్చేకన్నా ముందు మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తెచ్చింది. ఆ చట్టాలు కార్మికుల సంఘటిత శక్తిని దెబ్బ తీసి వారిపై సాగే దోపిడీ తీవ్రతను పెంచుతాయి. అందుచేత నేటి ప్రపంచంలో కార్మిక-కర్షక ఐక్యత కేవలం భూస్వామ్య విధానంపై సాగే పోరులో విజయం సాధించడానికి మాత్రమే కాదు. కార్మికవర్గం భవిష్యత్తు నేడు విడదీయలేనంతగా రైతాంగం భవిష్యత్తుతో పెనవేసుకు పోయి వుంది. ఈ రెండు వర్గాలూ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి యొక్క, దాని భాగస్వామి అయిన దేశీయ గుత్త పెట్టుబడి యొక్క బాధితులుగా ఉన్నారు.

# పి.ఎం కేర్స్ నిధులకు యజమాని ఎవరు ?

పి.ఎం కేర్స్ నిధిని ఏ విధంగా ఖర్చు చేస్తున్నారు? దీని ద్వారా లబ్ధి పొందేవారెవరు? సహాయం అందక ఎదురు చూస్తున్న వారెవరు? పని తీరు లోని రహస్యం, ముఖ్యంగా దాని కేటాయింపులకు సంబంధించిన అస్పష్టత కారణంగా పి.ఎం కేర్స్ మీద అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇది భారత ప్రభుత్వ ఆధీనంలో, ప్రధానమంత్రి హామీ ఉంటుందనే ఉద్దేశంతో మిలియన్ల సంఖ్యలో భారతీయులు, విదేశీయులు భారీగా విరాళాలు సమకూర్చారు. నెలలు గడుస్తున్న కొద్దీ దీనికి సంబంధించి దాఖలవుతున్న అఫిడవిట్ల సంఖ్య పెరుగుతుండడంతో, ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వేతర సంస్థగా కనిపిస్తున్నది పి.ఎం కేర్స్ నిధిని ఏర్పాటు చేసిన 18 నెలల్లో దాని యాజమాన్యం గురించి, దానిపై అదుపు, దాని నిర్వహణ గురించి సమాధానాల కంటే ప్రశ్నలే చాలా ఎక్కువగా వస్తున్నాయి. వాస్తవానికి ఇప్పటి వరకు వసూలైన మొత్తం, పంపిణీ అయిన మొత్తాల గురించి ఏవిధమైన స్పష్టత లేదు. 'అసలు ఈ నిధులు భారతదేశ ప్రధానమంత్రికి సంబంధించినవా లేక దానికి బాధ్యుడైన నరేంద్ర మోడీకి సంబంధించినవా?' సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద అడిగిన ఆ ప్రశ్నలకు ఏ రకమైన సమాధానాలు రాలేదు.

పరస్పర విరుద్ధమైన (అధికార, అనధికార) ప్రకటనలను కొట్టిపారేయలేం. 'పి.ఎం కేర్స్ నిధి పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్ట్‌కు సంబంధించిన నిధి. ఇది ప్రభుత్వానికి లేదా రాష్ట్రానికి సంబంధించిన నిధి కాద'ని...ప్రధాని కార్యాలయానికి చెందిన దిగువ కార్యదర్శి స్థాయి అధికారి సంతకంతో ఢిల్లీ హైకోర్టులో దాఖలైన ఒక అఫిడవిట్ ఉద్ఘాటించింది. వసూలైన మొత్తం 'కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా' (సీఎఫ్ఐ)లో కనిపించదని కూడా అఫిడవిట్ లో తెలిపింది. పి.ఎం కేర్స్ నిధిని ప్రభుత్వాధీనం లోకి తీసుకొని రావాలని, లేదా సమాచార హక్కు చట్టం పరిధిలోకి తీసుకురావాలని దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలను (పిఐఎల్) సుప్రీంకోర్టుకు హాజరైన సొలిసిటర్ జనరల్, వివిధ కోర్టులకు హాజరైన ఇతర న్యాయాధికారులు వ్యతిరేకించారు. ఆర్టీఐ, సమాచారం ఇవ్వడానికి నిరాకరించినందువలన పిటీషన్‌దారులు కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది.

అఫిడవిట్లు దాఖలయి, వివిధ పత్రికల్లో వార్తా కథనాలు రావడంతో పి.ఎం కేర్స్ నిధి ప్రధాని కార్యాలయం నుంచి తరలివెళ్లింది. మన జాతీయ కోశాగారం నుండి వేతనాలు పొందుతున్న ప్రధానమంత్రి కార్యాలయ అధికారులు పి.ఎం కేర్స్ కు వారి ''గౌరవ'' సేవలందించారు. రాజ్యాంగబద్ధమైన పదవిని నిర్వహిస్తున్న మన ప్రధానమంత్రి ఆ నిధి ట్రస్ట్ బోర్డుకు చైర్మన్. ఆ నిధి వెబ్‌సైట్ లో ఉన్న వివరాల ప్రకారం, మన ప్రధానమంత్రి దాని సృష్టికర్తగా, మంత్రివర్గం లోని కేబినెట్ మంత్రులు ట్రస్ట్ సభ్యులుగా ఉంటారు. ఆ వెబ్‌సైట్ అధికారికంగా భారత ప్రభుత్వ




పోర్టల్‌గా, భారత ప్రభుత్వ చిహ్నంతో ఉంది.

నిధికి సంబంధించిన ప్రతీ వివరం, నిధిని అధికారికంగా ఏర్పాటు చేసినట్లు సూచిస్తున్నాయి. కానీ అది ఒక పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్ట్‌గా ప్రారంభమైనట్లు చెప్తున్నారు. దానికి, ప్రభుత్వం లేదా సీఎఫ్ఐతో ఎటువంటి సంబంధం లేదని దాని నిర్వాహకులు కోర్టులో చెప్పారు. ఇది భారత ప్రధానమంత్రి నిధికి తక్కువగానూ, నరేంద్రమోడీ నిధికి ఎక్కువగానూ ఉన్నపుడు దీనిలో ఎవరి జోక్యం ఉండాలి? అసలు ఇది ఎవరికి సంబంధించిన నిధి? మాయగాళ్ళు, మోసకారులు తాము అనుసరించిన మార్గం విజయం సాధించినందుకు గర్వపడుతున్నారు.

పి.ఎం కేర్స్ నిధి మార్చి 27న ప్రారంభమైన తరువాత, "దయచేసి ఈ నిధికి అందరూ సహాయం అందించాల"ని తోటి భారతీయులను కోరినట్లు మోడీ ట్వీట్ చేశారు. ఆ తరువాత మూడు రోజులకు అంటే 2019-20 ఆర్థిక సంవత్సరాంతానికి 3076 కోట్ల రూపాయల నిధి వసూలు అయింది. భయంకరమైన కరోనా మహమ్మారి తీవ్రమై, కఠినమైన లాక్‌డౌన్ విధించిన సమయంలో, కేవలం ఆరు వారాల్లో భారీగా రూ.10,600 కోట్లకు నిధి వసూళ్లు పెరిగాయి.

ప్రభుత్వ రంగ కంపెనీలు, ప్రైవేట్ కంపెనీలు, వ్యక్తులు కలిసి ఆ నిధులను సమకూర్చారు. ప్రభుత్వ రంగంలో, ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులు ఒకరోజు వేతనాన్ని ఆ నిధికి విరాళంగా అందించారు. భారతదేశ ప్రజలు, ప్రధానమంత్రి నిధికి సహాయం అందిస్తున్నామనే భావనతో విరాళాలు అందించారు. విదేశీ విరాళాలు అనుమతించబడ్డాయి. కంపెనీలు వాటి 'కార్పొరేట్ సామాజిక బాధ్యత' కేటాయింపులను కూడా ఆ నిధికే మళ్ళించాయి.

పద్దెనిమిది నెలల పాటు కోవిడ్-19తో పోరాడిన తరువాత, తమ జీవితాలపై ఆర్థిక, ఆరోగ్య ప్రభావాల నుంచి కొంత ఉపశమనాన్ని కలిగించే ఉద్దేశంతో ఏర్పాటైన ఈ నిధి గురించి భారతీయులకు కొంత సమాచారం ఉంది. ప్రభుత్వం ఈ నిధిని ఏర్పాటు చేసిన మూడు నాలుగు రోజుల తరువాత, మిలియన్ల సంఖ్యలో అసంఘటిత రంగ కార్మికులు లాక్‌డౌన్ కారణంగా వారి కుటుంబాలతో పట్టణ, నగర ప్రాంతాల నుండి సొంత గ్రామాలకు కాలినడకన భారీగా వలసలు మొదలుపెట్టారు. ఆ ప్రయాణంలో కనీసం వంద మంది తమ ప్రాణాలను కోల్పోయారు. స్వాతంత్ర్య భారతదేశంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో ఉన్న మానవ సంక్షోభాన్ని నివారించేందుకు, పి.ఎం కేర్స్ నిధి ద్వారా కాక, పౌర సమాజంలోని సంస్థలు ప్రజల విరాళాలతో భారీ సహాయ చర్యలకు పూనుకున్నాయి.

పి.ఎం కేర్స్ కు సహాయాన్ని ఎలా అందించాలనే వివరాలను మాత్రమే తన వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచింది. కానీ, 1948లో ప్రారంభమైన ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పి.ఎం.ఎన్.ఆర్.ఎఫ్) వలె కాకుండా, పి.ఎం కేర్స్ ఎవరి నుండి ఎంత విరాళం అందింది, ఎవరికి ఎంత కేటాయించారనే సమాచారం ప్రధానమంత్రి కార్యాలయం ఇవ్వదు. పి.ఎం.ఎన్.ఆర్.ఎఫ్ గత పది సంవత్సరాలకు (2010-11 నుండి 2019-20) సంబంధించిన జమా ఖర్చుల పట్టికను తన వెబ్‌సైట్లో ఉంచుతుంది. కానీ పి.ఎం కేర్స్‌కు సంబంధించిన ఇలాంటి సమాచారం అందుబాటులో ఉంచకుండా కేవలం మార్చి 31, 2020 నాటికి ఆడిట్ చేసిన లెక్కల వివరాలు మాత్రమే వెబ్‌సైట్‌లో ఉంచడం జరిగింది.

గడచిన సంవత్సరంలో తీవ్రమైన విమర్శలు చేసిన తర్వాత, ప్రధానమంత్రి కార్యాలయం ఈ నిధిని ఏర్పాటు చేయడంలోని ఉద్దేశాలను ఒక ప్రకటనలో తెలిపింది. రూ. 3100 కోట్లకు గాను సుమారు రూ.2 వేల కోట్లను వెంటిలేటర్ల కొనుగోలుకు కేటాయిస్తామని, రూ. వెయ్యి కోట్లను వలస కార్మికుల బాగోగుల కోసం వినియోగిస్తామని (వసతుల ఏర్పాటుకు, ఆహారం సమకూర్చడానికి, వైద్య సౌకర్యాలు మరియు వారి స్వస్థలాలకు పంపడానికి అవసరమైన రవాణా ఏర్పాట్ల కోసం రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేటాయిస్తామని), వంద కోట్లు వ్యాక్సిన్ ఉత్పత్తి క్రమం కోసం వెచ్చిస్తామని ఆ ప్రకటనలో తెలిపారు. "మేకిన్ ఇండియా" పాలసీ కింద 50 వేల వెంటిలేటర్లను తయారు చేసి, రాష్ట్రాలకు పంపిణీ చెయ్యాల్సి వచ్చిందని తెలిపింది.

పి.ఎం కేర్స్ నిధి పంపిణీ అనుకున్న ప్రకారం జరిగిందా లేదా అన్నది నిష్పాక్షికంగా ఆడిట్ జరిగిన తరువాత మాత్రమే తెలుస్తుంది. ఈ నిధిని, ఒక స్వతంత్ర సంస్థ అయిన 'భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్' ఆడిట్ చేయకుండా బిజెపి నాయకులతో సంబంధాలు కలిగి ఉన్న ఒక ప్రైవేట్ సంస్థ చేత ఆడిట్ చేయించారు. అయినా నిధులు ఎక్కువగా ఖర్చైన 2020-21 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ రిపోర్ట్ ఇప్పటికీ అందుబాటులో ఉంచలేదు. వాస్తవానికి ట్రస్ట్ దస్తావేజులు, డిసెంబర్ 2020లో అంటే పెద్ద మొత్తంలో విరాళాలు సేకరించిన తొమ్మిది నెలల తర్వాత మాత్రమే బహిరంగ పర్చారు. పి.ఎం కేర్స్ నిధిని ఒక 'చీకటి కొట్టు' అని పేర్కొంటూ, ప్రతిపక్షాలు ఈ సమస్యను లోక్‌సభ దృష్టికి తెచ్చాయి. కానీ పాలక బిజెపి...ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధిని, గాంధీలను ఎత్తిచూపుతూ సమస్యను పక్కదారి పట్టించింది.

కాబట్టి, భారత ప్రజానీకం ఈ ఏడాది ఆరంభంలో కరోనా మహమ్మారితో పోరాటం చేసిన సమయంలో, ఆక్సిజన్ సిలిండర్ల కొరత ఏర్పడింది. రెమ్‌డెసివిర్ లాంటి మందుల ధరలు విపరీతంగా పెరిగాయి. అప్పుడు కూడా పి.ఎం కేర్స్ నిధులను సమకూర్చలేదు. ఈ మహమ్మారికి గురైన భారతీయులు అనేక మంది పేదరికంలోకి నెట్టబడ్డారు. కానీ అటువంటి కుటుంబాలకు పి.ఎం కేర్స్ చేయూతనిచ్చిందని చెప్పుకున్న సందర్భాలు ఒక్కటి కూడా లేదు. కోవిడ్-19 సోకి కోలుకోలేక మరణించిన వారి కుటుంబాలకు రూ.50 వేల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కానీ ఈ పని చెయ్యాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలు. దేశంలో లక్షా ఇరవై వేల మంది పిల్లలు కోవిడ్ కారణంగా అనాథలుగా మారారని ఒక అధ్యయనం అంచనా వేసింది. కానీ ఆ అనాథ పిల్లల ఆలనా పాలనతో పాటు వారికి 18 సంవత్సరాలు వచ్చేంతవరకు వారి చదువులకయ్యే ఖర్చును భరిస్తుందని పి.ఎం కేర్స్ ఇంతవరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.

పి.ఎం కేర్స్ నిధిని ఏ విధంగా ఖర్చు చేస్తున్నారు? దీని ద్వారా లబ్ధి పొందేవారెవరు? సహాయం అందక ఎదురు చూస్తున్న వారెవరు? దాని పని తీరు లోని రహస్యం, ముఖ్యంగా దాని కేటాయింపులకు సంబంధించిన అస్పష్టత కారణంగా పి.ఎం కేర్స్ మీద అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇది భారత ప్రభుత్వ ఆధీనంలో, ప్రధానమంత్రి హామీ ఉంటుందనే ఉద్దేశంతో మిలియన్ల సంఖ్యలో భారతీయులు, విదేశీయులు భారీగా విరాళాలు సమకూర్చారు. నెలలు గడుస్తున్న కొద్దీ దీనికి సంబంధించి దాఖలవుతున్న అఫిడవిట్ల సంఖ్య పెరుగుతుండడంతో, ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వేతర సంస్థగా కనిపిస్తున్నది. ఒక రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ప్రధాని నేతృత్వంలో నడిచే ట్రస్ట్ మోసపూరితమైనదనే అనుమానం ప్రజలలో కలుగుతున్నది.

# సాగు ఎందుకు తగ్గుతోంది ?

కేంద్ర ప్రభుత్వం కోరుకుంటున్న కార్పొరేటు వ్యవసాయం జరగాలంటే రైతులు భూముల నుండి ఖాళీ చేయాలి. అది జరగాలంటే వ్యవసాయం వరుస నష్టాల్లో కూరుకుపోవాలి. కుటుంబ జీవనానికి, కనీస సదుపాయాలకు అప్పులపై ఆధారపడే పరిస్థితి పెరగాలి. రైతు సాగు చేయడం నిలిపివేయాలి. అప్పుడే వ్యవసాయ భూములు తక్కువ ధరకు లభ్యం కావడం, అత్యధిక జనాభా కూలీలుగా మారడం జరుగుతుంది. ఇందుకోసం జరుగుతున్న కుట్రలో భాగమే నేడు తగ్గుతున్న సాగు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగు విస్తీర్ణం పది లక్షల ఎకరాల్లో తగ్గింది. ఈ లెక్క ప్రభుత్వం ప్రకటించినది. వాస్తవ సాగు మరింత తగ్గి వుంటుంది. సాధారణంగా వర్షం రాకపోతే, ప్రాజెక్టులలో నీరు లేకపోతే సాగు తగ్గుతుంది. ఈ ఖరీఫ్‌లో ఇవి ప్రధాన కారణాలు కాకపోయినా సాగు తగ్గింది. ఇది ఈ సంవత్సరానికే పరిమితమైన సమస్య కాదు. సాగు విస్తీర్ణం తగ్గడం అనేది కొన్ని సంవత్సరాలుగా జరుగుతోంది. ఈ సంవత్సరం అది మరింత తీవ్రమైంది. వ్యవసాయ రంగంలో ఎందుకు ఈ పరిణామం జరుగుతోంది. ఈ పరిస్థితికి ముఖ్య కారణాలు ఏమిటి? వాటిని ఎలా పరిష్కరించుకోవాలి ? అనేది నేడు తీవ్రంగా ఆలోచించాల్సిన అంశం. లేకపోతే వ్యవసాయం వుంటుంది, వ్యవసాయం చేసే రైతు వుండడు. అనంతపురం జిల్లాలో వేరుశనగ ప్రధాన పంట. 2000 సంవత్సరంలో 7.92 లక్షల హెక్టార్లలో సాగు కాగా, ఈ సంవత్సరం 4.74 లక్షల హెక్టార్లకు పడిపోయింది. అంటే గత పదకొండు సంవత్సరాల్లో 3.18 లక్షల హెక్టార్లలో వేరుశనగ సాగు తగ్గింది. ఈ మేరకు కొత్త పంటల సాగు కొంత పెరిగినా నికరంగా 2.74 లక్షల హెక్టార్లలో పంట సాగు కావడంలేదు. ఇదే పరిస్థితి రాష్ట్ర వ్యాపితంగా వుంది. ఈ పరిణామంపై ఎ.పి. రైతుసంఘం, శోధన సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి పదిరోజుల్లో 21 మండలాల్లోని 77 గ్రామాల్లో 498 మంది రైతుల దగ్గర సర్వే జరిగింది. ఏటేటా పంట దిగుబడి తగ్గిపోవడం, పెట్టుబడి ఖర్చు భారీగా పెరగడం, గిట్టుబాటు ధర అందకపోవడం, ప్రభుత్వ సహాయం క్రమంగా తగ్గిపోవడం, వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం ప్రధాన కారణాలుగా రైతులు తెలిపారు.

**పెట్టుబడి ఖర్చు**

2017 ఖరీఫ్‌లో 4,03,135 హెక్టార్లలో వేరుశనగ సాగు చేస్తే మొత్తం పెట్టుబడి ఖర్చు రూ.1835 కోట్లు. దిగుబడి 3,99,749 మెట్రిక్ టన్నులు. 2020 సంవత్సరంలో 4,80,595 హెక్టార్లలో సాగు చేస్తే అయిన పెట్టుబడి ఖర్చు రూ. 2,913 కోట్లు. దిగుబడి 2,18,781 మెట్రిక్ టన్నులు. గత సంవత్సరం ఒక ఎకరా వేరుశనగ పంట వేయడానికి ఎకరాకు రూ.18 వేలు ఖర్చు కాగా, ఈ సంవత్సరం రూ.24 వేల వరకు అయింది. ఇలాగే రాష్ట్రంలో ఇతర పంటల సాగు ఖర్చు పెరిగింది.

**విత్తన సామర్థ్యం**

గతంలో రైతులు తమ పొలంలో లేదా తన చుట్టూ వుండే గ్రామాల్లో పండిన మంచి పంట నుండి విత్తనాలను సేకరించుకునేవారు. ఈ పరిస్థితి ప్రస్తుతం పూర్తిగా లేకుండా పోయింది. ప్రభుత్వమే కొత్త పరిశోధనలు చేస్తున్నట్లు వాటితో పంట సాగు చేస్తే అద్భుతాలు జరుగుతున్నట్లు విస్తృతంగా ప్రచారం చేస్తోంది. పరిశోధన అనంతరం వేసిన మొదటి రకం విత్తనం దిగుబడికి అదే విత్తనం మూడో పంట కాలానికి దిగుబడి సగానికి సగం తగ్గిపోతోంది. ప్రతి సంవత్సరం కొత్త విత్తనాల పరిశోధన జరగదు. పరిశోధనల మీదే ప్రభుత్వాలకు శ్రద్ధ లేదు. ఈ పరిస్థితిని బహుళజాతి కంపెనీలు ఉపయోగించుకుంటున్నాయి. తమ



విత్తనాల వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నాయి. రైతు కొత్త విత్తనాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లడం, అధిక మొత్తంలో ఖర్చు చేసి విత్తనాలను కొనడం, దిగుబడి రాక నష్టపోవడం జరుగుతున్నది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2012లో జిల్లాలో 7.08 లక్షల హెక్టార్లు సాగు కాగా ... హెక్టారుకు 409 కిలోల దిగుబడి వచ్చింది. 2018లో 4.64 హెక్టార్లలో సాగు చేయగా దిగుబడి 200 కిలోలకు పడిపోయింది.

**యాంత్రీకరణ**

వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరిగింది. ఇందులో కొన్ని ప్రయోజనాలు వున్నాయి. అయితే అంతకంటే ఎక్కువగా పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో పశువులపై ఆధారపడి వ్యవసాయం చేసేటప్పుడు ఒకసారి పశువులు కొనడానికి ఖర్చు చేస్తే చాలా సంవత్సరాల వరకు వాటి సంతానంతో వ్యవసాయ పనులు సాగేవి. మేత, వాటి నిర్వహణ మాత్రమే వుండేది. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా కనిపించడంలేదు. ట్రాక్టర్లు, యంత్రాలు పెరిగిపోయాయి. దుక్కి నుండి కోతల వరకు ఎకరాలు, గంటల ప్రాతిపదికగా ఖర్చు చేసే పరిస్థితి వచ్చింది. వీటికయ్యే ఖర్చు ఏ రోజుకు ఆ రోజే నగదు రూపంలో చెల్లించాల్సి వస్తుంది. ఇందుకోసం చేతిలో నగదు వుండాలి. ఇది లేని వారికి రెండు మార్గాలు మాత్రమే వున్నాయి. ఒకటి అప్పు చేయడం, రెండు సాగు చేయకుండా వదిలేయడం. అలాగే గతంలో పేద, మధ్యతరగతి రైతులు ఒకరికి ఒకరు బదులుగా పొలాల్లో పనులు చేసుకునేవారు. దీనివల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గేవి. యంత్రాలు వచ్చిన తర్వాత ఈ అవకాశం లేకుండా పోయింది.

**ఎరువులు, పురుగుమందుల ధరలు**

వీటి ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత ఐదు సంవత్సరాల క్రితం డిఎపి 20-20-013 రకం 50 కేజీల బస్తా రూ.400-450 వుండేది. ప్రస్తుతం రూ.1200, ఎన్‌పికె 14-35-14 రకం రూ.450 నుండి రూ.1500కు, పొటాష్ రూ.300 నుండి రూ.1100 కు పెరిగింది. అలాగే పురుగు మందుల ధరలు గత ఆరు సంవత్సరాల్లో 200 శాతం పెరిగాయి. మోనోక్రోటోఫాస్ లీటర్ రూ.220 నుండి రూ.450-500కు, క్లోరిపైరిఫాస్ లీటర్ రూ.180 నుండి రూ.500 కు పెరిగింది. వీటికి తోడు బయో మందుల ధరలకు అదుపు లేదు. కంపెనీలు తమ ఇష్టం వచ్చినట్లుగా ఎంఆర్‌పి వేస్తున్నాయి. ఎంఆర్‌పి రేటుకు అమ్మడం అంటే ప్రభుత్వం నిర్ణయించిన లేదా గుర్తించిన ధర అనే భావన ప్రజల్లో వుంటుంది. ప్రోక్లైన్ అనే పురుగు మందు డబ్బా పైన రూ.550 ఎంఆర్‌పి వుంటే, రైతులకు రూ.300కే ఇస్తున్నారు. అంటే ఎంఆర్‌పి ధరకు వాస్తవంగా అమ్మే ధరకు ఇంత వ్యత్యాసం వుందని ప్రభుత్వాలకు తెలియదా? తెలిసినా ఎందుకని నియంత్రించడంలేదు?

**గిట్టుబాటు ధరలు**

ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రైతులకు అందే పరిస్థితే లేదు. ఆలస్యంగా కొనుగోలు ప్రారంభించడం, నిబంధనల పేరుతో పంటను తిరస్కరించడం, చెల్లింపులు మరింత ఆలస్యం చేయడంతో అనివార్యంగా రైతులు ప్రైవేటు వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తుంది. కొన్ని ప్రాంతాల్లో ఫెర్టిలైజర్ షాపుల వారు ఎరువులు, పురుగుమందులు అప్పులు ఇచ్చి పంటను తామే కొంటున్నారు. మిర్చి, పత్తి పంటల్లో ఇది మరీ ఎక్కువగా వుంది.

ఆరు సంవత్సరాల క్రితం 42 కేజీల వేరుశనగ బస్తా ధర రూ.1970, ఇప్పుడు 45 కేజీల బస్తా రూ.1800. ప్రభుత్వాలు ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా అందడంలేదు. వేరుశనగ క్వింటాకు రూ.5,550 ప్రకటించింది. అంటే 45 కేజీలకు రూ. 2,500. కాని ఇది ఎక్కడా అమలు కావడంలేదు. ప్రైవేటు వ్యాపారులు కేవలం రూ.1800కే కొనుగోలు చేస్తుంటే ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. రైతు ఏ నమ్మకంతో వ్యవసాయం చేస్తాడు? ఇది ఒక పంట పరిస్థితే కాదు. అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు అందడంలేదు. అందుకే ప్రతి సంవత్సరం రైతు పెట్టుబడి నష్టపోతున్నారు. ఎంత సాగు చేస్తే అంత అప్పు అనే విధంగా మారింది.

**తగ్గుతున్న ప్రభుత్వ సహాయం**

రైతుల గురించి ఎన్నికల్లో చెప్పిన హామీలకు అమలులో జరుగుతున్న సహాయానికి ఏమాత్రం పొంతన వుండడంలేదు. గత ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు 75 నుండి 90 శాతం సబ్సిడీతో డ్రిప్పు పరికరాలు ఇచ్చేవారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్న ప్రాంతాల్లో ఈ డ్రిప్ సేద్యం సాగు విస్తీర్ణాన్ని పెంచింది. అనంతపురం జిల్లాలో 2014-15 సంవత్సరంలో 7,912 మంది రైతులు 8,548 హెక్టార్లలో బిందు సేద్యం చేస్తే 2018-19 సంవత్సరానికి 3600 మంది రైతులు, 40,000 హెక్టార్లల్లో సాగు చేసారు. 2019-20 సంవత్సరంలో 29 వేల హెక్టార్లకు కొత్తగా అర్జీలు పెట్టుకున్న రైతులు తమ వాటాగా రూ. 9 కోట్లు ప్రభుత్వానికి చెల్లించారు. కాని వైసిపి ప్రభుత్వం 2019 నుండి ఇప్పటి వరకు బిందు సేద్యానికి ఒక్క రూపాయి విడుదల చేయలేదు. పరికరాలు ఇవ్వడం లేదు. దీంతో పాత పరికరాల స్థానంలో కొత్తవి ప్రైవేటు కంపెనీల నుండి ఎక్కువ ధరకు కొనుగోలు చేయడమో లేదా బిందు సేద్యాన్ని వదులుకోవడమో జరుగుతోంది.

వర్షం మీద ఆధారపడిన రైతుల పంట ఎప్పుడూ నష్టాల్లోనే వుంటుంది. అందుకే ప్రభుత్వాలు పంట నష్టపరిహారం చెల్లించాల్సి వచ్చేది. 2009 నుండి 2020 వరకు జిల్లా రైతులు నష్టపోయింది రూ.28,920 కోట్లు. ప్రభుత్వాలు చెల్లించిన ఇన్‌పుట్ సబ్సిడీ కేవలం రూ. 3,013 కోట్లు. గత తెలుగుదేశం ప్రభుత్వం 2018-19 సంవత్సర పంట నష్టపరిహారం రూ.1800 కోట్లు చెల్లిస్తామని జీవో ఇచ్చి అమలు చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించడం నిలిపివేసింది. ఎకరాకు రూ. పాతిక వేలు పెట్టుబడి పెట్టి పంట మొత్తం నష్టపోతున్న రైతుకు ... 'రైతు భరోసా' పేరుతో ప్రభుత్వం ఇస్తున్న రూ.15,300ను కూడా సంవత్సరానికి నాలుగు దఫాలుగా ఇస్తున్నారు. అందుకే రైతులు సాగు తగ్గించుకుంటున్నారు. ఇన్సూరెన్స్ నిబంధనలు రైతుల కంటే ప్రైవేటు కంపెనీలకు ఉపయోగపడే విధంగా వుంటున్నాయి. కొన్ని సంవత్సరాల్లో రైతులు చెల్లించే ప్రీమియం కంటే వచ్చే ఇన్సూరెన్స్ పరిహారం తక్కువగా వుంటుంది. ఉదాహరణకు 2015లో రూ.115.06 కోట్లు రైతులు ప్రీమియం చెల్లిస్తే, రైతులకు వచ్చిన పరిహారం రూ.109.66 కోట్లు.

నీటి కుంటలు, చెక్ డ్యాంలు నిర్మించుకోవడం, చెరువుల మరమ్మతులు చేసుకొని ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవాలని చెప్పిన ప్రభుత్వాలే నేడు వాటికి నిధులు నిలిపివేసాయి. ఈ పథకాలకు గతంలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చేది. దీనివల్ల భూగర్భజలాలు కొద్దిమేరకైనా పెరిగాయి. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం నిధులను నిలిపివేసింది. వీటికోసం రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేయడంలేదు.

**రైతు కుటుంబాల్లో నిరాస్తకత**

పొలం బీడు పెట్టడం అగౌరవంగా రైతులు భావించేవారు. దాంతో అప్పు చేసైనా సాగు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిపోయింది. పైన వివరించిన కారణాల వల్ల ఏ రైతు కుటుంబంలో కూడా తమ పిల్లలు వ్యవసాయం చేయాలని కోరుకోవడంలేదు. పిల్లలు కూడా వ్యవసాయ పని కంటే పట్టణాల్లో ఏదోక వృత్తి చేసి జీవించడానికే ఇష్టపడుతున్నారు. ప్రభుత్వ విధానాలు కూడా ఈ పద్ధతినే పరోక్షంగా ప్రోత్సహిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కోరుకుంటున్న కార్పొరేటు వ్యవసాయం జరగాలంటే రైతులు భూముల నుండి ఖాళీ చేయాలి. అది జరగాలంటే వ్యవసాయం వరుస నష్టాల్లో కూరుకుపోవాలి. కుటుంబ జీవనానికి, కనీస సదుపాయాలకు అప్పులపై ఆధారపడే పరిస్థితి పెరగాలి. రైతు సాగు చేయడం నిలిపివేయాలి. అప్పుడే వ్యవసాయ భూములు తక్కువ ధరకు లభ్యం కావడం, అత్యధిక జనాభా కూలీలుగా మారడం జరుగుతుంది. ఇందుకోసం జరుగుతున్న కుట్రలో భాగమే నేడు తగ్గుతున్న సాగు. వ్యవసాయం వుంటుంది, కాని రైతులు చేసే వ్యవసాయం కాదు, కార్పొరేట్లు చేసే వ్యవసాయం వుంటుంది. దేశం వుంటుంది కాని ఆ దేశానికి వెన్నెముక అయిన రైతు మాయమైపోతున్నాడు. రైతు వ్యతిరేక, కార్పొరేటు అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడకుండా సాగును పెంచలేం.

# నగదీకరణ ముసుగులో ప్రైవేటీకరణ

'నగదీకరణ' కార్యక్రమం ద్వారా రూ. 6 లక్షల కోట్లు వస్తాయని గొప్పలు చెప్పుకోవడం పెద్ద మోసం. 'నగదీకరణ' చెయ్యదల్చుకున్న ఆస్తుల విలువ ఎంత? వాటి నుండి ఆదాయం ఇంత వరకు ఎంత వస్తున్నది? ఇప్పుడు మార్కెట్టులో ఆస్తులను లీజుకిస్తే ఎంత రాబడి వస్తుంది? ...అన్న వివరాలు బహిరంగపర్చలేదు. ఎంతో రాబడి రాగల ఆస్తులను కారుచౌకగా పెట్టుబడిదారులకు అప్పగించి, తమ అనుంగు మిత్రులకు దోచిపెట్టే స్కీం కాబట్టే ప్రభుత్వం ఇంత గోప్యంగా వ్యవహరిస్తున్నది.

కేంద్ర ఆర్థికశాఖా మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గత నెల 23వ తేదీన ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ పైప్‌లైన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు 2021-22 బడ్జెట్టులో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలకు అనుగుణంగా 'నీతి ఆయోగ్' ఆస్తుల నగదీకరణకు సంబంధించి రెండు సంపుటాలతో కూడిన ప్రతిపాదనలుజేసింది. ఇందులో రోడ్లు, విద్యుత్తు, సహజ వాయువు, పెట్రోలియం ఉత్పత్తుల పైపులైన్లు, గోడౌన్లు, రైల్వే ఆస్తులు, టెలికాం టవర్లు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్, విమానాశ్రయాలు, ఓడరేవులు, స్టేడియంలకు సంబంధించిన ఆస్తులు వున్నాయి. ఈ ఆస్తులను 2021తో ప్రారంభించి నాలుగు సంవత్సరాలలో నగదీకరణ చేస్తారు. దీని మూలంగా రూ. 6 లక్షల కోట్ల ఆదాయం సమకూరుతుందని, ఆ మొత్తాన్ని మౌలిక సదుపాయాలకు ఖర్చు చేస్తామని, నిరర్థక ఆస్తులను ఉపయోగంలోకి తేవడానికి వీలవుతుందని, ప్రైవేటురంగ పెట్టుబడులు తరలివస్తాయని, ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన జరుగుతుందని ప్రకటించారు.

నగదీకరణను సమర్థించుకుంటూ ఆర్థికమంత్రి చెప్పినవన్నీ ప్రజలను మభ్య పెట్టటానికి ఉద్దేశించిన కల్లబొల్లి కబుర్లు. నగదీకరణ అనేది "ప్రైవేటీకరణ"కు మరొక రూపం మాత్రమే. కాకపోతే చేదు మాత్రకు తీపి పూయడం లాంటిది. నగదీకరణ అంటే ఆస్తులను అమ్మడం కాదని, ఆస్తుల యాజమాన్యం ప్రభుత్వం వద్దే వుంటుందని బిజెపి చెబుతున్నది. 20, 30, 50 సంవత్సరాలకు లీజుకిస్తా, లీజు కాలం అయిపోయిన తర్వాత మరల లీజును పొడిగిస్తూ వుంటే ఆస్తుల యాజమాన్యం నామక: ప్రభుత్వం పేరుతో ఉన్నా వాస్తవంలో అవి ప్రైవేటు పరమైనట్టే. అందుకే నగదీకరణ ప్రైవేటీకరణకు ముద్దు పేరు అంటున్నాం.

'నగదీకరణ' కార్యక్రమం ద్వారా రూ. 6 లక్షల కోట్లు వస్తాయని గొప్పలు చెప్పుకోవడం పెద్ద మోసం. 'నగదీకరణ' చెయ్యదల్చుకున్న ఆస్తుల విలువ ఎంత, వాటి నుండి ఆదాయం ఇంత వరకు ఎంత వస్తున్నది, ఇప్పుడు మార్కెట్టులో ఆస్తులను లీజుకిస్తే ఎంత రాబడి వస్తుంది అన్న వివరాలు బహిరంగ పర్చలేదు. ఎంతో రాబడి రాగల ఆస్తులను కారుచౌకగా పెట్టుబడిదారులకు అప్పగించి, తమ అనుంగు మిత్రులకు దోచిపెట్టే స్కీం కాబట్టే ఇంత గోప్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఈ స్కీం గురించి పార్లమెంటులో చర్చించలేదు. నిపుణులతో అధ్యయనం చేయించలేదు. ఏ మాత్రం పారదర్శకత లేకుండా ప్రభుత్వం ముందుకు పోతున్నది.

ఈ పథకం మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పడుతుందని ప్రభుత్వం చెబుతున్నది. ఆస్తులను లీజుకు తీసుకున్న ప్రైవేటు సంస్థలు భారీగా పెట్టుబడులను పెడతాయని, తద్వారా నిరర్థకంగా, నిరుపయోగంగా వున్న ఆస్తులు పూర్తిగా వినియోగంలోకి వస్తాయని, వాటి నాణ్యత పెరుగుతుందని ప్రభుత్వం చెబుతున్నది. కాని పెట్టుబడిదారులు లాభం కోసం వస్తారు. ఆస్తుల నుండి ఎంత లాభం, ఎంత తొందరగా గ్రహిద్దామా అని ఆలోచిస్తారు. లాభం పిండుకుని ఆస్తులను నిరర్థకం చేసి, ఆ తర్వాత వాటిని వదిలేస్తారు. అన్ని దేశాల అనుభవం ఇదే.

నగదీకరణ ద్వారా వచ్చే డబ్బును మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఖర్చు చేస్తామని చెబుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన దాని ప్రకారం మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 111 లక్షల కోట్లు కావాలి. అందులో రూ. 6 లక్షల కోట్లు ఏ మూలకు చాలవు. ఈ పేరుతో 'నగదీకరణ'ను సమర్థించుకోవడం 'హాస్యాస్పదం'. వున్న మౌలిక సదుపాయాలను ప్రైవేటు పెట్టుబడికి అప్పగించి, కొత్త మౌలిక సదుపాయాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా వుంది. వాటిని కూడా ప్రైవేటుకు అప్పగించడానికైతే ప్రభుత్వం నిర్మించడమెందుకు? ప్రైవేటు రంగాన్నే మౌలిక సదుపాయాలను నిర్మించమని అడగవచ్చు కదా !

వాస్తవం ఏమిటంటే మౌలిక సదుపాయాల నిర్మాణానికి ప్రైవేటు రంగం ముందుకు రాదు. కాని ఈ రంగంలో కూడా దానికి లాభం కావాలి. అందుకు ప్రజల సొమ్ముతో ప్రభుత్వం నిర్మించి సిద్ధం చేస్తే బరువు బాధ్యత లేకుండా ప్రైవేటు సంస్థలు లాభం చేసుకోవచ్చు. ఇదే నగదీకరణ అసలు స్వరూపం. ప్రభుత్వం 'నగదీకరణ' కిందకు తెచ్చిన ఆస్తులను 'బరువు బాధ్యతలు లేని' (రిస్క్ ఫ్రీ) ఆస్తులని పేర్కొనడంలో ఆంతర్యం ఇదే. లీజుకు తీసుకున్న తర్వాత ప్రకృతి విపత్తుల కారణంగా (తుఫాను భూకంపాలు, వరదలు, పెనుగాలులు, లాక్‌డౌన్లు) మౌలిక సదుపాయాలకు నష్టం జరిగితే ఈ ప్రైవేటు సంస్థలు బాధ్యత తీసుకోవు. వాటిని అత్యవసరంగా పునరుద్ధరించే పని ప్రభుత్వం మీద పడుతుంది. అంటే ఖర్చు ప్రభుత్వానిది, సంపాదన పెట్టుబడిదార్లది.

పై రంగాలు తరతమ భేదాలు లేకుండా ప్రజలందరికీ అవసరమైన సేవలు అందించేవి. సామాన్య ప్రజలకు కూడా నిత్యం అవసరమైనవి. వీటిని కూడా వదిలి పెట్టకుండా లాభాలు చేసుకోవడానికి ఈ రంగాలలోని అత్యంత లాభదాయకంగా వుండే భాగాలను మోడీ ప్రభుత్వం ప్రైవేటు కార్పొరేట్లకు అప్పగిస్తున్నది. ఈ రంగాల స్వభావం రీత్యా గుండుగుత్తగా కొనడానికి ప్రైవేటు పెట్టుబడి ముందుకు రాదు. కాబట్టి దొడ్డిదారిన 'నగదీకరణ' పేరుతో పెట్టుబడిదార్లకు ధారాదత్తం చేస్తున్నది.



మౌలిక సదుపాయాల విస్తరణకు 'నగదీకరణ' అవసరం అని కొంతమంది మేధావులు ప్రభుత్వంతో గొంతు కలుపుతున్నారు. విమర్శకులను మౌలిక సదుపాయాల అభివృద్ధికి, దేశ ప్రయోనాలకు వ్యతిరేకులుగా చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా చైనాతో పోలిక చేస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పన విషయంలో చైనా ఎంతో ముందుకు పోయిందని, చైనాను అధిగమించాలంటే మౌలిక సదుపాయాల నగదీకరణ అవసరమని వాదిస్తున్నారు. ఈ వాదన బోడిగుండుకు మోకాలిచిప్పకు ముడి పెట్టడంలా వుంది. మౌలికంగా దేశం అభివృద్ధి చెందాలంటే మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరం అనేదాంట్లో సందేహం లేదు. కాని దానికి 'నగదీకరణ' పరిష్కారం కాదు. చైనాలో మౌలిక సదుపాయాలు కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల ఆధ్వర్యంలో, వాటి పెట్టుబడులతో అభివృద్ధి చెందాయి. ప్రైవేటురంగ ప్రమేయం నామమాత్రం. చైనాయే కాదు, ప్రపంచంలో అనేక దేశాలు మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వ రంగానికి పెద్ద పీట వేశాయి. వున్న ప్రభుత్వ రంగాన్ని కూడా మన పాలకులు 'నగదీకరణ' పేరుతో వదిలించుకుంటున్నారు. ఇది ఆత్మహత్యా సదృశం.

## వరద ముంపు కాలనీ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ



వేడిపల్లి, అక్టోబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) హబ్సిగూడ డివిజన్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవ్ ద చిల్డ్రన్ ఇండియా విత్ కొలాబరేషన్ వర్జన్ సి ఐ ఎస్ ఎస్ కన్సల్టెన్సీ వారి సహకారంతో స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతనహరీష్ సహాయంతో రామంతాపూర్ పెద్ద చెరువు వరద ముంపు కాలనీ సాయిచిత్ర నగర్లో నివసిస్తున్న పేద కార్మికులు దాదాపు 80 కుటుంబాలకు తమ వంతు సహాయంగా ప్రతి కుటుంబానికి 20 కేజీల బియ్యం, పప్పు, మిరప్పొడి, నూనె, పంచదార, పసుపు వంటి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్పొరేటర్ చేతన హరీష్ మాట్లాడుతూ పేద ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా మంచి పౌష్టికాహారాన్ని అందించాలనే ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవ్ ద చిల్డ్రన్ ఇండియా విత్ కొలాబరేషన్ వర్జిన్ సి ఐ ఎస్ ఎస్ కన్సల్టెన్సీ సభ్యులు ప్రభాకర్, రవికిరణ్, స్వాతి, కాలనీవాసులు భరత్, వేముల కొండ వెంకన్న గౌడ్, బీజేపీ నాయకులు సంజయ్ పటేల్, న్యాలకొండ సుమన్ రావు, చింతకింది ప్రవీణ్, ఎల్లాచారి, లక్ష్మీ పాల్గొన్నారు.

## తుల్జా భవాని అమ్మవారి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజికవర్గం మంచాల మండలం పరిధిలోని పటేల్ చెరువు తండలో తుల్జా భవాని అమ్మవారి దేవాలయ నిర్మాణానికి తండా వాసుల కోరికమేరకు ముఖ్యఅతిథిగా తండాకు విచ్చేసి 33వేల రూపాయలు అందజేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా తండా పెద్దమనుషులు మర్రి నిరంజన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు, నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పాడి పంటలు,మరియు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు , ఈ కార్యక్రమంలో నోముల ఎం పి టి సి జయ నందం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లచ్చిరాం, గణేష్ నాయక్,తండా పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి. దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## బహుజన బతుకమ్మ గోడ పత్రిక విడుదల

### రాష్ట్ర రైతు సంఘం సమితి అధ్యక్షుడు పి.నాగిరెడ్డి



వికారాబాద్ బ్యూరో 06 అక్టోబర్ ప్రజాపాలన : ప్రకృతి వ్యవసాయంతోనే బతుకమ్మకు సద్దులంటూ బహుజన బతుకమ్మను నిరంతర ఉద్యమంగా కొనసాగిద్దామని రాష్ట్ర రైతు సంఘం సమితి అధ్యక్షుడు పి.నాగిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు భాగంలో బహుజన బతుకమ్మ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పంచభూతాలను అమ్ముకునే బహుళజాతి కంపెనీలను నిరసిద్ధామని డిమాండ్ చేశారు. పంచభూతాలను నమ్ముకొని జీవిస్తున్న బహుజనులను ఆహ్వానిద్దామని హితవు పలికారు. ప్రకృతి పర్యావరణం ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతి అనే అంశాలను కేంద్ర బిందువుగా చేసుకుని బహుజన బతుకమ్మను ఉద్యమంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. 2021 నాటికి తెలంగాణ సాంస్కృతిక పునాదులపై సాగిన రాష్ట్ర సాధన ఉద్యమంలో 10 ఏళ్లకు ముందే బతుకమ్మను ఉద్యమ సాధారణంగా మనం ఉన్నామని స్పష్టం చేశారు. జన జీవితాలతో పాటు ప్రజల ఆహార సంస్కృతిని ఆట పాట మాటలను కబళించిన వలస అంతర్గత పాలన నుండి సంపూర్ణమైన అభివృద్ధి సాధించే వరకు ఉత్సవమే కాదని ఉద్యమం అంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. భూస్వామ్య సామ్రాజ్యవాద దోపిడీ పీడనల మూలంగా దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎస్.రత్నం, ఆంజనేయులు, దర్శన్, సంతోషమ్మ, సుదర్శన్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ మధిర మండల కమిటీ కార్యదర్శి మందా సైదులు ఏకగ్రీవంగా ఎన్నిక



మధిర అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండలం అంరాయపట్నం గ్రామంలో సిపిఎం పార్టీ మండల రూరల్ ఏడవ మహాసభ జరిగింది ఈ మహాసభలో గత నాలుగు సంవత్సరాల కాలంగా పార్టీ చేసిన కృషిని నెమరు వేసుకుని భవిష్యత్ కాలంలో పార్టీని ముందుకు తీసుకుపోవడం కోసం నూతన మండల కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది ఆ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మంద సైదులు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎన్నికైన సైదులు కు పలువురు అభినందనలు తెలియజేశారు.గత నాలుగు సంవత్సరాల కాలంలో పార్టీని అననుకూల పరిస్థితుల నుండి విలువైన పోరాటాలు నిర్వహించి పార్టీ ప్రతిష్ఠను పెంచేందుకు పార్టీ మండల కమిటీ ఐక్యంగా పనిచేసి ఫలితంగా గతం కంటే పార్టీ ప్రతిష్ట ప్రజా పునాది మెరుగుపడిందని మహాసభలో చర్చల ద్వారా వ్యక్తం అయిందని తెలిపారు.మండల కమిటీలో సభ్యులుగా మద్దాల ప్రభాకర్ ఓట్ల శంకర్రావు నాయుడు శ్రీరాములు తో పాటు కొత్త సభ్యులుగా దొంతి వీరాచారి తేజావత్ నాగేశ్వరరావు చేగొండి వెంకాయమ్మ మరియు 14 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

## భట్టి విక్రమార్క చొరవతో సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు



మధిర అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: మధిర కాంగ్రెస్ కార్యాలయం మధిర,మడుపల్లి లోని పలువురు అనారోగ్యంతో వివిధ హాస్పిటల్స్ నందు చికిత్స పొందిన అనంతరం అక్కడ అయిన ఖర్చు ను తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ.లిమధిర శ్యాసన సభ్యులు మల్లుభట్టి విక్రమార్కలి ద్వారా దరఖాస్తు చేసుకోగా మల్లుభట్టి విక్రమార్క సిఫార్సు మేరకు పలువురికి సీఎం సహాయ నిధి నుండి చెక్కులు మంజూరు అయ్యాయి. కాగా అట్టి చెక్కులను ఈ రోజు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిశోర్,మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తాలి చేతుల మీదుగా అందించటం జరిగింది,లబ్దిదారులకు వివరాలు నర్సింహారావు.మడుపల్లి..36,000,శైలజ60,000,వారికిఅందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర మండల %ంఎ% సెల్ అధ్యక్షులు లిదారా బాలరాజులి మున్సిపల్ కౌన్సిలర్ లికోన ధని కుమార్లి మండల %ర% సెల్ అధ్యక్షుడు లి తేజావతబాలునాయక్‌లి టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు లిషేక్ జహంగీర్,లి %ంఎ% సెల్ పట్టణ అధ్యక్షుడు లిగద్దల లాలయ్యాలి పట్టణ %దీజ% సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యాలి మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి కాంగ్రెస్ నాయకులు ఆదిములం శ్రీనివాసరావులి లిమైలవరపుచక్రి మొదలగు వారు పాల్గొన్నారు.

## అక్టోబర్ 9న దళిత బంధు కై చలో హైదరాబాద్



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను నియమించాలని, దళిత బంధు ను రాష్ట్రమంతా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9న కెవిపిఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరుగు దళితుల మహాధర్నాను జయప్రదం చేయాలని కెవిపిఎస్ కర పత్రం విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా బోడ సామేలు మాట్లాడుతూ దళితులు, గిరిజనులపై రాష్ట్రంలో అనేకచోట్ల దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా పట్టించుకునే వారే లేరని, దళితులకు అన్యాయం జరిగితే తమ గోడు చెప్పుకోవడానికి ఉన్న ఎస్సీ ఎస్టీ కమిషన్ కు చైర్మన్ లేక తలలేని మొండెం లాగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ ఎస్టీ కమిషన్ కు చైర్మన్ ను నియమించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బందు పథకాన్ని అమలు చేసి దళితులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ రుణం కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులందరికీ రుణాలు మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్నటువంటి ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సబ్సిడీలు వెంటనే విడుదల చేయాలన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఎస్సి కార్పొరేషన్ రుణాలు అందించాలన్నారు. పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కు కేటాయించిన నిధులు ఖర్చు చేయకుండా దారి మళ్లిస్తున్నారని వారు విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దళిత వాడలను అభివృద్ధి చేసేందుకు నిర్దిష్టంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 9వ తేదీన జరుగు మహాధర్నాలో దళితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ కరత్ ,శంకర్ ,రాజు ,విజయ్, గిరి తదితరులు పాల్గొన్నారు..

## రెండు ప్రభుత్వ ఆసుపత్రులకు ఒకే డాక్టర్ !!




హైదరాబాద్, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: మానవదేహంలో అన్నీ ఉన్నా గుండె పాత్ర గుండెదే, అలాగే ఆసుపత్రిలో ఎంతమంది సిబ్బంది ఉన్నా డాక్టర్ లేకుండా ఏ పని ముందుకు సాగదు. సనత్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఇదే పరిస్థితి కొనసాగుతుందా అంటే అవుననే సమాధానమే వినిపిస్తుంది.సనత్ నగర్ అంటేనే పేదప్రజలుఅధికంగా నివసించే చోటు అలాంటి చోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లేకపోవడంతో ప్రక్కనున్న ప్రభుత్వాసుపత్రి డాక్టర్ రెండు హాస్పిటల్ లను పర్యవేక్షిస్తున్నట్టు సమాచారం. అయితే ఆసుపత్రిలో సిబ్బంది, మందులకు కొరత లేకున్నా ముఖ్యమైన డాక్టర్ లేకపోవడంతో ప్రజలు అయోమయంలో ఉండడం గమనార్హం. స్థానిక డివిజన్ వైద్యాధికారిని వివరణ కోరగా ఆ ప్రభుత్వాసుపత్రిలో పనిచేసిన డాక్టర్ వినాయక రావు ప్రమోషన్ పై బదిలీ అయి నెల రోజుల వరకు అవుతుందని, ఆర్ బి ఎస్ కె డాక్టర్ లతో ప్రస్తుతం సేవలు కొనసాగిస్తున్నట్లు,పక్కనున్న ప్రభుత్వాసుపత్రి డాక్టర్ ఈ హాస్పిటల్ ను కూడా చూస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఉన్న సనత్ నగర్ లో ప్రభుత్వాస్పత్రికి పర్మినెంట్ డాక్టర్ లేకపోవడం దయనీయం అంటున్నారు ప్రజానీకం.

## కె.సి.ఆర్, కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు పాలాభిషేకం: ఆలయ చైర్మన్ అదిరే నారాయణరావు



వెల్గటూర్, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: వెల్గటూర్ మండలములోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి కోటి లింగాలను పర్యాటక క్షేత్రంగా ప్రకటిస్తూ వర్షాకాల అసెంబ్లీ సమావేశంలో వర్షకాల ముఖ్యమంత్రి .కెసి.ఆర్ కట్టించిన ఈ నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడే విధంగా కార్యసిద్ధి తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో పర్యాటక కేంద్రంగా ప్రకటించారు. ఆలయ చైర్మన్ పదిరె నారాయణ రావు ఆధ్వర్యంలో కె.సి.ఆర్, కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు పాలాభిషేకం చూశారు. ప్రత్యేక పూజలు ముఖ్యమంత్రి, కొప్పుల ఈశ్వర్ గోత్రనామాలతో నాయకులు అర్చన అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్ పి టి సి బి సుధారాణి రామస్వామి, తె.రా.స మండల శాఖ అధ్యక్షులు చెల్లూరి రామచంద్ర గౌడ్, రవితేజ, ఆలయ డైరెక్టర్లు కనపర్తి సుధాకర్ రావు, సత్యనారాయణ, సంకొజు తిరుమల చారి, ఆలయ అర్చకులు నాగరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోగన్ పల్లిలోన్యాయ విజ్ఞాన సదస్సు



కోరుట్ల, అక్టోబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి): భారత దేశం స్వాతంత్ర్యం సాధించి 75 వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మరియు సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం ఆజాద్ కె అమృత్ మహోత్సవ్ అనే కార్యక్రమం ద్వారా దేశంలో ఉన్న ప్రతీ మారుమూల గ్రామంలో ఉన్న సామాన్య ప్రజానీకానికి చట్టాల పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశ్యం తో ప్రతీ గ్రామంలో న్యాయ విజ్ఞానసదస్సులు ఏర్పాటు చెయ్యాలని జిల్లా జడ్జి సూచనల మేరకు, కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ కుమార్ ఆదేశాల ప్రకారం కోరుట్ల మండలం లోని జోగన్ పల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు వినియోగదారుల రక్షణ చట్టం, ప్రాంసరి నోట్ ,వృద్ధులా సంక్షేమ చట్టం మద్యపానం గురించి ఆస్తిబధలాయింపుల చట్టాల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల తహసీల్దార్ సత్యనారాయణ, సిఐ రాజశేఖర రాజు , ఎస్ఐ సతీష్ , కోరుట్ల మండల న్యాయవిజ్ఞాన సదస్సు ఇంచార్జి మరియు బార్ అసోసియేషన్ కోరుట్ల సెక్రటరీ బైరి విజయ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కడకుంట్ల సదాశివరాజు, కోరుట్ల కోర్ట్ ప్రభుత్వ న్యాయవాది కటుకం రాజేంద్రప్రసాద్, బార్ అసోసియేషన్ ట్రెజరర్ కొంపల్లి సురేష్,న్యాయవాది ప్రేమ్ సాగర్, ముఖరం,గ్రామ సర్పంచ్ దుంపల నర్సు రాజా నర్సయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నరసింహులపల్లి శ్రీ భలరామకృష్ణ యాదవ సంఘం ప్రమాణ స్వీకారం...



బీరుపూర్, అక్టోబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ నరసింహులపల్లి గ్రామంలో శ్రీ భలరామకృష్ణ యాదవ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకోని సంఘాన్ని కూడ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మంగళవారం రోజున సాయంత్రం సంఘం అధ్యక్షునిగా అన్నం రాజేందర్ ప్రధాన కార్యదర్శిగా గొర్ల ప్రశాంత్ ఉపాధ్యక్షుడిగా కటికరెడ్డి సతీష్ కోశాధికారి గొడుగు మధుసూదన్ కమిటీ సభ్యులు లింగాల మహేష్ జంగిలి మల్లేష్ సుంచు మల్లేష్ సుధా నరేందర్ గొట్టె అంజన్న గుడిసె చంద్రప్రకాష్ ఎడ్ల నారాయణ సంఘ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మంగళవారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధ్యక్షుడు కార్యదర్శి సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ భలరామకృష్ణ యాదవ సంఘ భవనాన్ని మంజూరు చేయాలని కోరారు. సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడు అంకిత భావంతో పని చేసి సంఘం అభివృద్ధికి ఆర్థికంగా సామాజిక నైతిక విలువలకు లోబడి సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని తీర్మానం చేశారు.

## గంజాయి పట్టివేత



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 6 ( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని వేడిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు మైనర్ బాలురు తమ వ్యవసాయ భూమి లో గంజాయి మొక్కలను పెంచుతూ వాటిని అధిక ధరలకు అమ్మడం జరుగుతున్నది గత మూడు నెలల క్రితం మైనర్ బాలురు తమ వ్యవసాయ భూమిలో గంజాయి విత్తనాలను వేసి మొక్కలు పెంచి ఈరోజు వాటిని అమ్మటానికి వెళ్తుండగా పోలీసులకు నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి మైనర్ బాలులను పట్టుకొని మెట్పల్లి ఇంచార్జ తాసిల్దార్.వినయ్ కుమార్ సమక్షంలో మైనర్ బాలురు పెంచిన టువంటి గంజాయి మొక్కలను స్వాధీనపరచుకొని అట్టి మైనర్ల పై కేసు నమోదు చేయడం జరిగినది అని మెట్పల్లి సీఐ,ఎల్ శ్రీను తెలిపినారు ఈ గంజాయి పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన టువంటి ఎస్సై ఏం రాజ ప్రమీలను అభినందించారు

## అనాథ ఆశ్రమంలో వృద్ధులకు భోజనం అందించిన హై కేర్ హాస్పిటల్




మధిర, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: మధిరలోవృద్ధులకు మతిస్థిమితం లేని వారి కొరకు. మధిర రెస్క్యూ టీం వారి సారధ్యంలో నడుస్తున్న ఆర్కె ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో. హై కేర్ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు .డాక్టర్ జంగా. నవీన్ రెడ్డి, మనీషా పెళ్లి రోజు సందర్భంగా మాట్లాడుతూఅన్నం పరబ్రహ్మ స్వరూపం అని దాని కొరకే పేదలకు అన్నదాన కార్యక్రమం చేసినట్లు వారు తెలిపారు పేదలకు వృద్ధులకు పండ్లు,స్వీట్లు కేకు,భోజనం షేక్ బాజీ సహకారంతో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర రెస్క్యూ టీం దోర్నాల రామకృష్ణ నిస్సి, రామారావు,సుదర్శన్ పాల్గొన్నారు.

## సీతమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో గూడు లేక ఎన్నో సంవత్సరాల నుండి బాధపడుతున్న దుగ్యాల సితమ్మకు తన సొంత ఖర్చులతో ఇల్లు కట్టిస్తానని మాట ఇచ్చిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి%ళిదీబత్ఎూాఅఖురి%నిర్మాణం అవుతున్న సీతమ్మ ఇల్లు పనులను ఈ రోజు స్వయంగా వెళ్లి పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిపి కృపేష్,వైస్ ఎంపిపి ప్రతాప్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు నర్సింహా,స్థానికులు గ్రామస్తులు,బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లు చేసిన ఎమ్మెల్యే సంజయ్




జగిత్యాల, అక్టోబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ పావని కంటి ఆసుపత్రిలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 21 మందికి మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసినారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, యూత్ నాయకులు ఆర్షద్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ఆర్టీసి మధిర డిపో పరిధిలోని ప్రయాణికులకు మరియు పరిసర గ్రామ ప్రజలకు శుభవార్త



మధిర అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: దసరా పండుగ సందర్భంగా హైదరాబాదుకు వెళ్ళు ప్రయాణికులు కనీసం 30 మంది కంటే ఎక్కువ మంది ఉన్నట్లయితే బస్సు నేరుగా మీరు ఉన్న చోటికి వచ్చి మిమ్మల్ని పికప్ చేసుకోవడం జరుగుతుంది. కావున ఈ సదవకాశాన్ని రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు, కాలనీవాసులు, గురుకుల పాఠశాల విద్యార్థులు, వలస కార్మికులు, ఉమ్మడి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొనగలరని తెలియజేయుచున్నాము. ప్రయాణ ఛార్జీలు, బస్సుల వేళలు తదితర విషయాలపై మధిర డిపో మేనేజర్ శ్రీ ఎస్ దేవదానం 99 59 22 59 61 , ట్రాఫిక్ ఇంచార్జ్ శ్రీ వనమా నరసింహారావు గారిని 70 32 8 9 39 93 సంప్రదించగలరు అని డిపో మేనేజర్ శ్రీ. ఎస్. దేవదానం తెలియ చేసారు.

### ఎమ్మెల్యే ఆనందును సన్మానించిన వికారాబాద్ మండల నాయకులు



వికారాబాద్ బ్యూరో 06 అక్టోబర్ ప్రజాపాలన : అసెంబ్లీ వర్షాకాల సమావేశంలో దళిత బంధు విశిష్టత గురించి అద్భుతంగా మాట్లాడిన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనందును వికారాబాద్ మండల నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు వికారాబాద్ మండల నాయకులు శాలువా కప్పి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు కమాల్ రెడ్డి, వికారాబాద్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ గయాజ్, సీనియర్ నాయకులు రాంరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు గఫార్, కొటాలగూడెం సర్పంచ్ రాములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు మహిపాల్, యూత్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, యూత్ వైస్ ప్రెసిడెంట్ సురేష్, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ మండల కమిటీ ఎన్నిక మూడో సారి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా తిప్పర్తి శివ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,జూలూరుపాడు, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: జూలూరుపాడు మండల కేంద్రంలో ఎ.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో విశ్వబ్రాహ్మణ మండల కమిటీ నిర్వహించారు ,మండల కమిటీ అధ్యక్షునిగా తిప్పర్తి శివ ని మండలంలోనా విశ్వబ్రాహ్మణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని శివ తెలిపారు ,అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక ప్రభుత్వాలు మారుతున్న విశ్వబ్రాహ్మణులకు తల రాతలు మారలేదని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణ బంధు పథకాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ,వృత్తినే జీవనాధారంగా చేసుకొని బ్రతుకుతున్న విశ్వబ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా వసతులు కల్పించాలని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉచిత కరెంటు ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, నిరుద్యోగులైన విశ్వబ్రాహ్మణులకు ఉద్యోగం కల్పించాలని కరోనా బారిన పడి మృతి చెందిన కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, మండల అధ్యక్షుడిగా నాకు ఈ పదవి ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, విశ్వబ్రాహ్మణ సమస్యలను తీర్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు ,నూతన కమిటీ గా బాధ్యతలు చేపట్టిన గౌరవ అధ్యక్షులు సున్నం రామ కృష్ణమాచారి ,గౌరవ సలహాదారులు ఎలాబాక ముత్తా చారి ,వైస్ ప్రెసిడెంట్ సున్నం పిచ్చా చారి ,ఎలాబాక శ్రీనివాస చారి ,ప్రధాన కార్యదర్శి మహాదేవ వెంకటేశ్వర్లు ,కాసర్ల మంగ చారి, ప్రచార కార్యదర్శి ఎలాబాక శ్రీనివాసాచారి ,సన్నం పవన్ ,కోశాధికారి పూసల శ్రీనివాసాచారి, సహాయ కార్యదర్శి సున్నం శేఖర్ చారి ,ఉప సహాయ కార్యదర్శి చంద్రగిరి రమేష్, మహిళా కార్యదర్శి రాచర్ల పావని ,ఉప మహిళా కార్యదర్శి ఊర్మిళ విజయనిర్మల ,మండలంలోని విశ్వబ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించే 'బతుకమ్మ సంబరాల' వేడుకలను విజయవంతం చేద్దాం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే తెలంగాణ రాష్ట్ర పండుగ 'బతుకమ్మ'ను సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో సింగరేణి యాజమాన్యం ఆదేనుశానుసారం తెలంగాణ సంప్రదాయం తో తంగేడి రకరకాల పూలతో బతుకమ్మ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో తేదీ 06.10.2021 నుండి నిర్వహించడానికి ఆదేశించడమైనది. ఇందులోభాగంగా కార్పోరేట్ ఏరియాలో కూడా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబారాలను ఆటపాటలతో ఘనంగా నిర్వహించడానికి కార్పోరేట్ ఏరియా కో ఆర్డినేటర్లతో శ్రీ కె. బసవయ్య జిఎం. పర్సనల్.వెల్ఫేర్ అండ్ సిఎస్ ఆర్. మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో సింగరేణి సేవా సమితి కార్పోరేట్ ఏరియా కో-ఆర్డినేటర్ గా శ్రీమతి కె.మునీలరాజ్ ను శ్రీ కె. బసవయ్య జిఎం. పర్సనల్.వెల్ఫేర్ అండ్ సిఎస్ ఆర్. గారు నియమించడమైనది . ఈ సమావేశంలో శ్రీ ధన్ పాల్ శ్రీనివాస్ డి జి యం. పర్సనల్,సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు శ్రీ బేతిరాజు,శ్రీ గట్టు స్వామి, శ్రీ కె.వరప్రసాద రావు పి ఏ, ఎస్ ఎస్ ఎస్ కో -ఆర్డినేటర్ శ్రీ ఈ ఏ . షరీఫ్ మరియు కార్పోరేట్ ఏరియా సింగరేణి సేవా సమితి మహిళా కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్కకి ఆర్యవైశ్య సంఘాల కృతజ్ఞతలు



మధిర అక్టోబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి : ఎన్నో ఏళ్లుగా హామీలకు మాత్రమే పరిమితమై ఆచరణకి నోచుకోకుండా నిలిచిపోయిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆచరణలోకి తీసుకురావాలని కోరుతూ మంగళవారం సీఎల్పీ లీడర్ మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకోవడం పట్ల మధిర ఆర్య వైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల మధిరకు వచ్చిన సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్కను మధిర ఆర్యవైశ్య కార్పొరేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అంతే కాకుండా దీని గురించి ఆర్యవైశ్యుల అభ్యర్థనను మన్నించి ఇచ్చిన మాట మేరకు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మల్లు భట్టి విక్రమార్కకి ఆర్యవైశ్య కార్పొరేషన్ పోరాట కమిటీ మరియు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఆర్యవైశ్య ప్రముఖులు ఇరుకుల్ల లక్ష్మీ నరసింహారావు, రంగా వెంకటేశ్వరరావు, మిరియాల రమణ గుప్తా, రంగా అప్పారావు, కోన ధని కుమార్, పల్లపాతు ప్రసాదరావు, కురువెళ్ల కృష్ణ, మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, కుంచం కృష్ణారావు, ఇరుకుళ్ళ సురేష్, చల్లా సత్యనారాయణ,డోకుపర్తి సత్యంబాబు, దేవిశెట్టి రంగారావు, వేముల తిరుపతిరావు, పుల్ల ఖండం చంద్రశేఖర్, చారుగుండ్ల నరసింహమూర్తి, వేముల నవీన్ నాళ్ళ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# కెసిఆర్ పథకాలతో రైతులకు మేలు



**రైతన్న సినిమా ద్వారా రైతులకు వివరించిన నటుడు నారాయణమూర్తి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

మధిర, అక్టోబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి తీసుకొని వచ్చిన వ్యవసాయ చట్టాన్ని రద్దు చేయాలని, ఈ చట్టాల వల్ల రైతులకు జరుగుతున్న నష్టాన్ని గురించి వివరించిన సినీ నటుడు ఆర్.నారాయణమూర్తిని టిఆర్ఎస్ పార్టీ తరపున అభినందిస్తున్నట్లు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారు. ఈ విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఈ సినిమా ద్వారా వివరించడం జరిగిందన్నారు. ఆత్మహత్యలు లేని తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దటమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అన్నారు. సినీ నటుడు ఆర్ నారాయణమూర్తి మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలకు నిరసనగా అనేక నెలలుగా రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. స్వామినాథన్ కమిషన్ కమిటీ సిఫార్సులను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటలు రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు జిల్లా నాయకులు మల్లాది వాసు మండల పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు కనుమూరి వెంకటేశ్వర రావు ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు చావా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ట్రిబుల్ ఐటీ సీట్ సాధించిన జిల్లేపల్లి జస్వంత్ సన్మానించిన సామాజిక సేవకుడు నిహాల్ డయాగ్నస్టిక్ సెంటర్ అధినేత శ్రీనివాస్




ఎర్రుపాలెం ప్రజా పాలన ప్రతినిధి 6అక్టోబర్ ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామనికి చెందిన జిల్లేపల్లి శ్రీనివాస్ ఉష దంపతుల కుమారుడు జస్వంత్ బాసరలోని ట్రిబుల్ ఐటీ స్వీట్ సాధించినందుకు కు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన సామాజిక సేవకుడు నిహాల్ డయాగ్నొస్టిక్ సెంటర్ అధినేత శ్రీనివాస్ మరియు గ్రామ సర్పంచ్ బ్రహ్మయ్య. ఈ సందర్భంగా నిహాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పేద కుటుంబం నుండి వచ్చిన జస్వంత్ ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం అభినందనీయం. ఇకపై కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని నేటి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు మరియు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపాడు

## ఢిల్లీ పర్యటనకు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య



హైదరాబాద్ అక్టోబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి: ఢిల్లీ బయలు దేరిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య. ఎస్సీల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించటానికి బుధవారం నాడు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఢిల్లీ పర్యటనకు బయలుదేరిన జి.చెన్నయ్య.

## చనిపోయిన రైతుల ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తి ప్రదర్శన



హైదరాబాద్ అక్టోబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి: ఉత్తరప్రదేశ్ లో సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేసిన దీక్ష శిబిరంపై హోం శాఖ సహాయ మంత్రి ఆశిష్ మిశ్రా కొడుకు కారు కర్కశంగా దూసుకెళ్లి నలుగు రైతులను ఉద్యమకారులను బలి తీసుకున్నాడు. చనిపోయిన రైతులకు ఆత్మ శాంతి కలగాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీతా రావు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ గీతా రెడ్డి ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ ప్రాంతంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. చనిపోయిన బాధిత రైతు కుటుంబాలకు వెంటనే ఒక్కో కుటుంబానికి 2 కోట్ల నష్ట పరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. బాధిత రైతు కుటుంబాలను పరామర్శించడానికి వెళుతున్న ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని అక్రమంగా అరెస్టు చేసి పోలీసులు నిర్బంధించారు. అక్రమ అరెస్టులు బిజెపి నిరంకుశ పాలనను నిరసిస్తూ ప్రియాంక గాంధీ గారికి వెంటనే క్షమాపణ చెప్పాలని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఇన్చార్జి కోఆర్డినేటర్ నీలం పద్మ, వైస్ ప్రెసిడెంట్ వరలక్ష్మి, సిటీ ప్రెసిడెంట్ మస్రత్, సికింద్రాబాద్ ప్రెసిడెంట్ ప్రభా, జనరల్ సెక్రెటరీ లక్ష్మి షబానా, శైలజ, ముంతాజ్, జెరీన మొదలగువారు పాల్గొన్నారు

## ఆజాద్ కా అమృత మహెూత్సవ న్యాయ సేవ అవగాహన సదస్సు



బోనకల్,ప్రజా పాలన ప్రతినిధి, అక్టోబర్ 6: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మర్రి తిరుపతిరావు అధ్యక్షతన ఈరోజు ఆజాద్ కా అమృత మహెూత్సవ న్యాయ సేవ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. జరిగిన ఈ సదస్సులో లాయర్ తేళ్లప్రోలు వెంకటరావు మాట్లాడుతూ ప్రజలలో చట్టాలపై అవగాహన ఉండాలని బాల్య వివాహాలు లేకుండా మహిళలపై దాడులు లేకుండా పాఠశాలకు వేళ్లని పిల్లలకు అవ్వగహన చట్టపరమైన కేసుల విచారణ జరుపుకునేందుకు అవగాహన కల్పించుకోవాలి అని న్యాయపరమైన సలహాల మేరకు ఇలాంటి సదస్సుల ద్వారా ప్రజలను చైతన్యవంతం పరుచుకునేందుకు సివిల్ జడ్జి ద్వారా గ్రామాల్లో పని చేస్తున్నా పేరాలగల్ వాలంటీర్స్ ద్వారా న్యాయ సేవ కార్యక్రమాలు పొందాలని కొరారు. ఈ కార్యక్రమంలో పేరా వాలంటీర్స్ ఎం యశోద, టీ లక్ష్మి,ఎన్ సునీత, గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు టీకాలు నివారణ కార్యక్రమం




బోనకల్, ప్రజా పాలన ప్రతినిధి, అక్టోబర్ 6: మండలంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 30 వరకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం మండలంలో ప్రతి గ్రామమునందు నిర్వహించబడుతుంది. ఈ వ్యాధి సోకిన గేదెలు, ఆవులకుపాల దిగుబడి తగ్గుట మరియు పని సామర్థ్యం తగ్గడం జరుగుతుంది.కావున మండల గ్రామాలలోని రైతులు గమనించి ఆర్థికంగా నష్టపోకుండా ప్రతి ఒక్కరూ తమ పశువులకు గాలికుంటు టీకాలులను తప్పకుండా వేయించాలని బోనకల్ పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆళ్ళ పాడు గ్రామంలో సర్పంచ్ మర్రి తిరుపతి రావు ఆధ్వర్యంలో గేదెలకు, ఆవులకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనకల్ పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, వి ఎల్ ఓ గోపాల్ రావు, నాగేందర్, చిన్నయ్య, ప్రసాద్ మరియు గోపాల మిత్రా లు అశోక్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# విజయ్ మూవీలో మహేశ్ బాబు కూతురు సితార?



తమిళనాట విజయ్ కి ఉన్న క్రేజ్ గురించి .. మాస్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పని లేదు. ఆయన సినిమా విడుదలవుతుందంటే అక్కడ ఓ పండగ జరుగుతున్నట్టుగానే ఉంటుంది. ప్రతి థియేటర్ దగ్గర జాతర వాతావరణమే కనిపిస్తుంది. ఆయన సినిమాలు ఫస్టులుక్ నుంచి మొదలుపెడితే ఫస్టు వీక్ వసూళ్ల వరకూ కొత్త రికార్డులను కొల్ల గొడుతూనే ఉంటాయి. అలాంటి విజయ్ కమల్ .. రజనీ మాదిరిగా మొదటి నుంచి తెలుగు మార్కెట్ పై దృష్టి పెట్టలేదు. ఈ మధ్యనే 'విజిల్' .. 'మాస్టర్' వంటి సినిమాలు ఇక్కడ భారీస్థాయిలో విడుదలయ్యాయి. ఇక తెలుగులో కూడా తన మార్కెట్ ను పెంచుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఉన్నాడని తెలుస్తోంది. తెలుగు సినిమాలు చేయాలని ఆయన నిర్ణయించుకోవడం కూడా అందులో భాగమేనని అంటున్నారు. దిల్ రాజు నిర్మాణంలో .. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో ఆయన ఒక సినిమా చేయనున్నాడనే విషయం తెలిసిందే. తెలుగు .. తమిళ భాషల్లో ఒకేసారి ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమాను పట్టాలెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే ఈ సినిమాకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఈ సినిమాలో 9 .. 10 ఏళ్ల పాప పాత్ర ఉందట. ఆ పాత్రకి చాలా ప్రాముఖ్యత ఉంటుందని అంటున్నారు. అలాంటి ఈ పాత్రను మహేశ్ బాబు కూతురు 'సితార'తో చేయిస్తే బాగుంటుందనే ఉద్దేశంతో వంశీ పైడిపల్లి ఉన్నాడని అంటున్నారు. ఈ సినిమాతో సితారను బాలనటిగా పరిచయం చేయడానికి ఆయన ఉత్సాహపడుతున్నాడని చెబుతున్నారు. ఈ విషయంలో ఆయన మహేశ్ ను ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నాడని అంటున్నారు. వంశీ పైడిపల్లి .. మహేశ్ బాబు ఫ్యామిలీ ఫ్రెండ్స్. అందువలన మహేశ్ బాబును ఒప్పించడంలో ఆయన సక్సెస్ కావొచ్చని అంటున్నారు. ఒక వైపున అల్లు అర్జున్ కూతురు 'అర్హ' 'శాకుంతలం' సినిమాతో పరిచయమవుతున్న సంగతి తెలిసిందే. ఇక విజయ్ సినిమా 'తెరి' ద్వారానే మీనా కూతురు కూడా బాలనటిగా పరిచయమైంది. ఆ సినిమా ఆ పాపకి మంచి పేరు తెచ్చిపెట్టింది. ఇక సితార చూస్తే మొదటి నుంచి కూడా తను చాలా యాక్టివ్. అందువలన ఈ సినిమాతో సితార ఎంట్రీ జరిగే అవకాశమైతే కనిపిస్తోంది. అయితే ఈ సినిమాలో అలాంటి పాత్ర ఒకటి ఉందా? లేదా? అనే విషయంలోనే క్లారిటీ రావలసి ఉంది. ప్రస్తుతం విజయ్ 'బీస్ట్' సినిమా చేస్తున్నాడు. నెల్సన్ దిలీప్ కుమార్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నాడు. భారీ బడ్జెట్ తో నిర్మితమవుతున్న ఈ సినిమాలో ఆయన జోడీగా పూజ హెగ్డే అలరించనుంది. అనిరుధ్ సంగీతం ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. విజయ్ ఈ సినిమా షూటింగు పూర్తయిన వెంటనే వంశీ పైడిపల్లి ప్రాజెక్టు పైకి వచ్చేస్తాడని అంటున్నారు. తెలుగులో మొదటిసారిగా విజయ్ చేస్తున్న ఈ సినిమాలో మరెన్ని విశేషాలు చోటు చేసుకుంటాయో చూడాలి. సితారా నిజంగానే యాక్ట్ చేయనుందా? అనేది తెలియాలి.

# 'దృశ్యం 2' సస్పెన్స్ కంటిన్యూ




మలయాళ సూపర్ హిట్ మూవీ దృశ్యం 2 కు రీమేక్ గా రూపొందిన తెలుగు దృశ్యం 2 విడుదల విషయంలో సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. వెంకటేష్.. మీనాలు ప్రధాన పాత్రల్లో నటించిన దృశ్యంకు మంచి స్పందన వచ్చింది. ఆ సినిమా ఘన విజయం సాధించిన నేపథ్యంలో సహజంగానే సీక్వెల్ పై ఆసక్తి మరింతగా పెరిగింది. అంచనాలు అందుకునేలా ఒరిజినల్ దృశ్యం 2 ను తెరకెక్కించిన దర్శకుడు జీతూ జోసెఫ్ తెలుగు లో రీమేక్ చేయడం జరిగింది. ఈ సినిమా విడుదల విషయంలో గత కొన్ని నెలలుగా సస్పెన్స్ కొనసాగుతోంది. షూటింగ్ పూర్తి అయ్యి నెలలు నెలలు గడుస్తున్నా విడుదల విషయంలో సస్పెన్స్ ఎందుకు అంటూ వెంకీ అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో చిత్ర యూనిట్ సభ్యులు ప్రేక్షకులను కన్ఫ్యూజ్ చేస్తున్నారు. మొదట దృశ్యం 2 ను థియేటర్లలోనే విడుదల చేయాలనుకున్నారు. కాని కరోనా కారణంగా థియేటర్లు ఎప్పటికి ఓపెన్ అవుతాయో తెలియని పరిస్థితి. దాంతో నారప్ప మాదిరిగానే ఓటీటీ లో విడుదల చేస్తామని అనధికారికంగా క్లారిటీ ఇచ్చారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో వినాయక చవితి సందర్బంగా దృశ్యం 2 విడుదల కన్ఫర్మ్ అని అంతా అనుకున్నారు. కాని వినాయక చవితికి సినిమా విడుదల కాలేదు. ఇదే సమయంలో థియేటర్లు పూర్తి స్థాయిలో ఓపెన్ అయ్యి మంచి సినిమాలకు మంచి వసూళ్లు నమోదు అవుతున్నాయి. దృశ్యం 2 వంటి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ కు ఖచ్చితంగా మంచి వసూళు నమోదు అవుతాయనే నమ్మకంను అంతా వ్యక్తం చేశారు. అందుకే థియేటర్లలో విడుదల చేయాలని భావిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. దృశ్యం 2 మేకర్స్ నిర్ణయం మార్చుకుని థియేటర్లలో రావాలనుకోవడం పట్ల అంతా కూడా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమయంలోనే దృశ్యం 2 ను మళ్లీ ఓటీటీ అంటూ ప్రచారం జరుగుతోంది. అసలు దృశ్యం 2 విడుదల విషయంలో మేకర్స్ ఆలోచన ఏంటీ అనేది అఫిషియల్ గా తెలియడం లేదు. థియేటర్ల ద్వారా విడుదల చేసేందుకు డిస్నీ ప్లస్ హాట్ స్టార్ నుండి వ్యతిరేకత వస్తుందని.. నిర్మాతలు ఓటీటీ వాళ్లను ఒప్పించడంలో విఫలం అవ్వడం వల్ల థియేటర్ రిలీజ్ సాధ్యం అవ్వడం లేదు అంటూ టాక్ వినిపిస్తుంది. క్లీన్ యూ సెన్సార్ దక్కించుకున్న దృశ్యం 2 ను థియేటర్లలో విడుదల చేయడం దాదాపుగా అసాధ్యం అని తేలిపోయింది. ఒకటి రెండు రోజుల్లో దసరా లేదా దీపావళికి దృశ్యం 2 ను ఓటీటీ ద్వారా విడుదల చేస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# సోషల్ మీడియా లో అజిత్ "వలిమై" పిక్స్ వైరల్!

అజిత్ కుమార్ హీరోగా హెచ్. వినోథ్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం వలిమై. ఈ చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం నుండి విడుదల అయిన గ్లింప్స్ మరియు ఫస్ట్ సింగిల్ సైతం సినిమా పై భారీ అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ చిత్రం నుండి కొన్ని పిక్స్ విడుదల అయ్యాయి. వర్కింగ్ స్టిల్స్ మరియు సినిమాకి సంబందించిన కొన్ని పిక్చర్స్. అవి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. హుమ ఖురేషీ, కార్తికేయ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం కి యువన్ శంకర్ రాజా సంగీతాన్ని అందిస్తున్నారు. జీ స్టూడియోస్ మరియు బే వ్యూ ప్రాజెక్ట్స్ ఎల్ ఎల్ పి పతాకం పై ఈ చిత్రాన్ని బోని కపూర్ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో దింపేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.



# బంధుప్రీతికి ఇండస్ట్రీలో తావు లేదు : రానా



నెపోటిజం.. గత కొన్నేళ్లుగా వినిపిస్తున్న మాట ఇది. దీని కారణంగా చాలా మంది తమ టాలెంట్ని నిరూపించుకోలేకపోతున్నారని చర్చలు జరుగుతూనే వున్నాయి. తాజాగా మరోసారి దీనికి సంబంధించిన చర్చ మళ్లీ మొదలైంది. గత రెండేళ్లుగా ఇండియన్ సినిమా పరిశ్రమలో బంధుప్రీతి ఎక్కువైందనే వాదన బలంగా వినిపిస్తోంది. దీనిపై చాలా మంది ప్రముఖులు తమ తమ అభిప్రాయాలని వివిధ వేదికలపై వెల్లడించారు. తాజాగా నెపోటిజంపై రానా దగ్గుబాటి కూడా స్పందించారు. కుటుంబ వారసత్వాన్ని పునికపుచ్చుకుని సినిమాల్లోకి ప్రవేశించిన రానా బంధుప్రీతిపై తన అభిప్రాయాన్ని తాజాగా ఓ నేషనల్ డైలీకి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. దగ్గుబాటి కుటుంబంకు ఇండస్ట్రీలో వున్న గుర్తింపుని దృష్టిలో పెట్టుకుని రానా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నెపోటిజం నిర్వచనం ప్రకారం రాజకీయ సోపానం లేదా ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమే ఇది వర్తిస్తుందని.. సినీ రంగానికి ఇది వర్తించదని తెలిపారు. సినీ రంగం కళలపై ఆధారపడి వుంటుంది. ఇక్కడ టాలెంట్ వున్న వాళ్లే రాణిస్తారు. పేరున్న కుటుంబం వారికే ఇక్కడ చోటుంది మిగతా వారికి వుండదు అనేది లేదు. ఇక్కడ ప్రతీ ఒక్కరూ తమని తాము నిరూపించుకోవడానికి కృషి చేయాల్సిందే అని రానా తనదైన స్టైల్లో సినీ రంగంలో నెపోటిజానికి తావులేదని తేల్చిపారేశాడు. ప్రస్తుతం రానా భారీ ప్రాజెక్ట్ లలో నటిస్తూ బిజీగా వున్న విషయం తెలిసిందే. పవర్ స్టార్ పవన్ కల్యాణ్తో కలిసి భీమ్లా నాయక్‌లో నటిస్తున్నాడు. సాగర్ కె. చంద్ర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి త్రివిక్రమ్ స్క్రీన్ప్లే.. మాటలు అందిస్తున్న విషయం తెలిసిందే. దీని తరువాత వెంకటేష్తో కలిసి ఓ వెబ్ సిరీస్ని కూడా చేయబోతున్నాడు.

# 'ఎఫ్ 3' సెట్స్ లో పుష్పరాజ్ ఫన్..!



అల్లు అర్జున్ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో "పుష్ప" సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో లారీ డ్రైవర్ పుష్పరాజ్ అనే ఊర మాస్ పాత్రలో బన్నీ కనిపించనున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 17న ఫస్ట్ పార్ట్ ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని శరవేగంగా షూటింగ్ పూర్తి చేస్తున్నారు. అయితే ఈరోజు బుధవారం బన్నీ ఉన్నట్టుండి "ఎఫ్ 3" సెట్స్ ని సందర్శించి చిత్ర బృందాన్ని సర్ప్రైజ్ చేశారు. విక్టరీ వెంకటేష్ – వరుణ్ తేజ్ హీరోలుగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ "ఎఫ్ 3". ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతోంది. ప్రధాన తారాగణం అంతా పాల్గొనే ఓ హిలేరియస్ సీక్వెన్స్ ని షూట్ చేస్తున్నారు. ఈ సమయంలోనే అల్లు అర్జున్ సెట్స్ కు వెళ్లి టీమ్ అందరితో కాసేపు ముచ్చటించారు. 'ఎఫ్ 3' సెట్స్ కు బన్నీ విచ్చేసిన విషయాన్ని తెలియజేస్తూ.. మేకర్స్ సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేశారు. వీటిల్లో వెంకటేష్ – వరుణ్ తేజ్ – రాజేంద్ర ప్రసాద్ – సునీల్ – వెన్నెల కిషోర్ – దర్శకుడు అనిల్ రావిపూడి లతో అల్లు అర్జున్ ముచ్చటిస్తున్నారు. అనుకోకుండా బన్నీ ఈ సెట్స్ కి రావడంతో అక్కడ సందడి నెలకొందని తెలుస్తోంది. కాగా సూపర్ హిట్ 'ఎఫ్ 2: ఫన్ అండ్ ఫ్రస్టేషన్' ఫ్రాంచైజీలో మరింత ఫన్ ని జోడించి "ఎఫ్ 3" చిత్రాన్ని రూపొందిస్తున్నారు అనిల్ రావిపూడి. ఇందులో వెంకటేష్ సరసన తమన్నా భాటియా.. వరుణ్ తేజ్ కు జోడీగా మెహ్రీన్ కౌర్ నటిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. తమ్మిరాజు ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు – శిరీష్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# సినిమా థియేటర్లకు హైకోర్టు కీలక ఆదేశాలు



తమిళనాడు సినిమా థియేటర్లలోకి వాటర్ బాటిల్స్ ను జ్యూస్ బాటిల్స్ ను తీసుకు రావడం నిషేదించాలని తీసుకున్న నిర్ణయంపై మద్రాస్ హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రేక్షకులు థియేటర్లకు వాటర్ బాటిల్స్ తీసుకు రావద్దు అంటే థియేటర్ల యాజమాన్యాలు ఖచ్చితంగా థియేటర్ లో ఫ్యూరిఫైడ్ కూలర్ వాటర్ ను అందించాలని.. శుభ్రమైన వాటర్ ను అందించినట్లయితే ప్రేక్షకులు థియేటర్ లోనికి వాటర్ బాటిల్స్ ను తీసుకు వెళ్లే అవకాశం ఉండదు కదా అంటూ కోర్టు ప్రశ్నించింది. మొదట యాజమాన్యాలు ఆ విషయమై దృష్టి పెట్టాలని.. ఆ తర్వాత మాత్రమే థియేటర్లలోకి వాటర్ బాటిల్స్ ను నిషేదించాలని కోర్టు ఆదేశించింది. ఎస్ 2 సినిమాస్ అనే థియేటర్ వాటర్ బాటిల్స్ మరియు జ్యూస్ లపై అత్యధిక రేటును వేస్తున్నారని.. 2016 లో హైకోర్టులో దేవరాజన్ అనే వ్యక్తి పిటీషన్ వేయడం జరిగింది. ఆ కేసుకు సంబంధించిన వాదోపవాదనలు జరుగుతూనే ఉన్నాయి. ఈ సమయంలోనే రాష్ట్రంలోని థియేటర్లలో పూర్తి స్థాయిలో వాటర్ బాటిల్స్ ను అనుమతించకూడదు అనే నిర్ణయానికి వచ్చారు. ఆ నిర్ణయంపై కూడా హైకోర్టులో విచారణ జరిగింది. ఆ విచారణ సందర్బంగా హైకోర్టు పై వ్యాఖ్యలు చేయడం జరిగింది. థియేటర్లలోకి వాటర్ బాటిల్స్ ను అనుమతించని పక్షంలో అక్కడ అందరికి ఆమోదయోగ్యమైన వాటర్ ను అందించాలని.. వాటర్ తాగేందుకు డిస్పోజబుల్ గ్లాస్ లను వినియోగించాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వాటర్ కూలర్లను థియేటర్లలో పూర్తి స్థాయిలో ఇన్ స్టాల్ చేసిన తర్వాతే బాటిల్స్ అనుమతించకూడదు అనే నిర్ణయాన్ని అమలు చేయాలని హైకోర్టు క్లియర్ గా తెలియజేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై థియేటర్ల యాజమాన్యాలతో కూడా చర్చించాల్సిందిగా కోర్టు సూచించింది. మరి రాష్ట్రంలో అన్ని థియేటర్లలో వాటర్ కూలర్ లను ఉంచడం సాధ్యమా అనేది చర్చనీయాంశంగా మారింది.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989